# బలగం TV
BALAGAM
నిజమే మా బలం..ప్రజలే మా బలగం

BALAGAM TV DIGTAL NEWS PAPER/ balagamtv100@gmail.com

హైదరాబాద్ ఆదివారం, 26 ఏప్రిల్-2026 | balagamtv100@gmail.com | పేజీలు-8


## మే9న ప్రధాని మోడీ పర్యటన



## రైతు భరోసా ఏమైంది... బోనస్ ఎటు పోయింది



- -వంచనతోనే వడ్ల సేకరణలో జాప్యం..
- -బోనస్ ఎగ్గొట్టడమే సర్కార్ వ్యూహం..
- - టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల : వడ్ల కొనుగోలులో జరుగుతున్న జాప్యం వెనుక ప్రభుత్వ కుట్ర దాగి ఉందని, మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే దురుద్దేశంతోనే ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటిఆర్ అన్నారు. శనివారం తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎన్నికల వేళ ఆకాశమే హద్దుగా హామీలిచ్చిన కాంగ్రెస్, అధికారం లోకి వచ్చాక రైతును నట్టేట ముంచిందని అన్నారు.అకాల వర్షాల భయంతో అల్లాడుతున్న రైతు తన పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ల కింద ఆకలి దప్పులతో పోరాడుతున్నా, సర్కార్‌కు కనీసం చీమకుట్టినట్లు కూడా లేకపోవడం శోచనీయమన్నారు. స్వయంగా రాహుల్ గాంధీ కౌలు రైతులకు బోనస్ ఇస్తామని ఉత్తరాలు రాశారని, ఆ మాటలు ఇప్పుడు గాలిలో కలిసిపోయాయా అని అన్నారు. తెలంగాణ పదేళ్ల ప్రస్థానంలో రైతు ఎన్నడూ ఇలాంటి అగచాట్లు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.? కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం కనిపిస్తుందని, స్థానిక ఎమ్మెల్యేగా తాను కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తానని ముందస్తు సమాచారం ఇచ్చినా, మిగతా 3లో..

## సిఎం రేవంత్‌తో పోలీస్ అధికారుల భేటీ





హైదరాబాద్,ఏప్రిల్25 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐసీసీసీలో సీనియర్ పోలీస్ అధికారులు మర్యా దపూర్వకంగా కలిసారు.డీజీపీ ర్యాంక్ ప్రమోషన్ పొందిన సీనియర్ ఐపీఎస్ అధికారులు వి.వి. శ్రీనివాసరావు, స్వాతి లక్రా, మహేష్ భాగవత్, చారు సిన్హా, డా. అనిల్ కుమార్, వి.సి. సజ్జనార్ లు కలిసి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం వీరికి డిజిలుగా ప్రమోషన్లు ఇచ్చింది. దీంతో వీరు సిఎం కలిసారు.

# తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ



కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచ వ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా... ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మ తో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి ఆశ్చర్య పరిచారు.

- కవిత సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర సేన ఆవిర్భావం
- తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం
- నా చెమటను చిందించి..పోరాటం చేశా
- సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు
- తెలంగాన కోసం పోరాడిన వారంతా మోసపోయారు
- మునుపటి కెసిఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం
- పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు
- అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా
- పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత

హైదరాబాద్,ఏప్రిల్25 : తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు. ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. మిగతా 3లో..

## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ



- రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు
- ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా

కోల్‌కతా,ఏప్రిల్25 : ప్రస్తుతం బెంగాలీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి మిగతా 3లో..

## అజారుద్దీన్, కోదండరామ్ లకు ఊరట



- గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్,ఏప్రిల్25 : గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం ప్రతిపాదించిన అజారుద్దీన్, కోదండరాం అభ్యర్థిత్వాలకు లైన్ క్లియర్ అయ్యింది. వారిద్దరి అభ్యర్థి త్వాలను ఆమోదిస్తూ గవర్నర్ శివప్రతాప్ శుక్లా సంతకం చేశారు. దీనిపై త్వరలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల కానుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై గత మూడేళ్లుగా వివాదం కొనసాగుతోంది. ఈ నెల 30లోగా ఎమ్మెల్సీ కాకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి కోల్పోనున్నారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి త్వాలను త్వరగా పరిశీలించాలని గవర్నర్‌ను ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. ఈ నేపథ్యంలో రాష్ట్రమంత్రి వర్గం ప్రతిపాదించిన పేర్లను ఆమోదిస్తూ గవర్నర్ తాజాగా సంతకాలు చేశారు. దీంతో ఈ ఇద్దరు ఇక ఎమ్మెల్సీలుగా కొనసాగనున్నారు.

## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

- గణపతి తదితరులు ఇంకా అజ్ఞతంలోనే ఉన్నారు
- తెలంగాణ డిజిపి శివధర్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్25 : తెలంగాణలో మావోయిస్టు ఉద్యమం అంతిమదశకు చేరుకోవడంతో మిగిలిన వారు కూడా లొంగుబాట పట్టారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొత్తం 47 మంది అజ్ఞాత మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరారు. లొంగి పోయిన వారిలో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, అలాగే దక్షిణ బస్తర్ డివిజనల్ కమిటీకి చెందిన కీలక నేతలు ఉన్నారు. ముఖ్యంగా హేమ్లా ఇతు (అలియాస్ విజ్జా), పోడియం లచ్చు (అలి యాస్ మనోజ్) వంటి నాయకులు ఈ జాబితాలో ఉన్నారని డీజీపీ తెలిపారు. లొంగుబాటు సందర్భంగా మావోయిస్టులు భారీగా ఆయుధాలు కూడా అప్పగించారు. మిగతా 3లో..

## అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

- ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి
- ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు



హైదరాబాద్,ఏప్రిల్25:బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన మిగతా 3లో..

## మమత, మోడీ..ఇద్దరూ ఇద్దరే



- ఆమె బెంగాల్‌ను..ఆయన దేశాన్ని నాశనం చేస్తున్నారు
- ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ నేత రాహుల్

కోల్‌కతా,ఏప్రిల్25 : ప్రధాని నరేంద్ర మోదీ, బెంగాల్ సీఎం మమతా బెనర్జీలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇద్దరూ అధికారం కోసం ఆరాటపడుతూ.. దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. తన చర్యలతో మమత బెంగాల్‌ను నాశనం మిగతా 3లో..

## టిఆర్ఎస్ ఆవిర్భావంతో బిఆర్ఎస్‌కు షాక్

- తమ బ్రాండ్ పోవడంతో నేతల్లో ఆందోళన



మిగతా 2లో..

## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

- లాభదాయక వ్యాపారాలపై దృష్టి సారించాలి
- టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్
- మంత్రి సీతక్క వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్25 : మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాలపై దృష్టి పెట్టా లని సూచించారు. టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైఫ్ స్కిల్స్, భద్రత, సైకిల్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడుతామని.. ఈ కార్యక్రమాలను బాలికలంతా సద్విని యోగం చేసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశర చేశారు. త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహిళల విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. శనివారం బీఆర్‌కే భవన్‌లో సెర్ఫ్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం, 'అమ్మకు అక్ష రమాల', సెర్ఫ్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి మహిళా అక్షరాస్యురాలిగా ఉండటమే తమ ప్రభుత్వ లక్షమని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. 5,239 గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణ పనులు ఊపందుకున్నాయని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని వీఓ భవనాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ పనులను వేగవంతం చేస్తున్న మిగతా 3లో..

## తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

- జెండా ఊపి ప్రారంభించిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్25 : హైదరాబాద్ స్కైరూట్ ఏరోస్పేస్ వేదికగా దేశపు తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1 ప్రయాణం మొదలు కానుంది. ఇందులో భాగంగా మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. శ్రీహరి కోటకు పంపనున్న రాకెట్ విక్రమ్-1ను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ప్రీ పైలట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకొని తదుపరి ప్రయోగం కోసం.. సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. ఇండియాలోనే తొలి ప్రైవేట్ రాకెట్ గా రికార్డుకెక్కిన విక్రమ 1 రాకెట్ ను ఫ్లాగ్ ఆఫ్ చేసి శ్రీహరి కోటకు పంపారు సీఎం రేవంత్ రెడ్డి. 2026 ఏప్రిల్ 25న శంషాబాద్ ఏరోస్పేస్ పార్క్‌లోని స్కైరూట్ సంస్థను సందర్శించారు సీఎం. ఆ సంస్థ తయారు చేసిన భారత తొలి ప్రైవేట్ కమర్షియల్ రాకెట్ విక్రమ్-1 గురించి తెలుసుకున్నారు. స్కైరూట్ సంస్థలో రాకెట్ తయారీ, టెక్నాలజీ తదితర అంశాల గురించి చర్చించారు. తొలి ప్రైవేట్ రాకెట్ తయారు చేసిన సంస్థ యాజమాన్యాన్ని అభినందించారు. రాకెట్ ను శ్రీహరికోట లోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి లాంచ్ చేయను న్నారు. దీంతో సీఎం రేవంత్ జెండా ఊపి శ్రీహరి మిగతా 3లో..

# కవిత పార్టీతో ఒరిగేదేమీ లేదు

**తెలంగాణలో వచ్చిదే బిజపియే**

**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**



హైదరాబాద్, ఏప్రిల్ 25 : కల్వకుంట్ల కవిత నేడు తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పేరు ప్రకటించారు. ఇక కవిత కొత్త పార్టీపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పందించారు. కేఏ పాల్ కూడా పార్టీ పెట్టారని గుర్తు చేశారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచించాలని పిలుపు నిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు. 'గతంలో టీ ఆర్ఎస్.. ఇప్పుడు బీఆర్ఎస్ పుట్టబోయే బిడ్డ పేరు టీఆర్ఎస్ అంటా.. ఎన్ని పార్టీలు వచ్చినా.. ఎన్ని పార్టీ లు ఉన్నా బీజేపీకి ఇబ్బంది లేదు.. తెలంగాణలో బీజే పీ అధికారంలోకి వస్తుందని రామచందర్‌రావు పేర్కొ న్నారు. ఇదిలా ఉండగా.. టీఆర్ఎస్ అధినేత్రి కవిత పార్టీ ఆవిర్భావసభలో బీజేపీపై ఫైర్ అయ్యారు. తెలం గాణ నుంచి 7మండలాలు లాక్కుంటే బీజేపీ ఎంపీలు మాట్లాడటం లేదన్నారు. 'విభజన హామీలు నెరవేర్చక పోతే బీజేపీ ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయా నికి బద్ధ వ్యతిరేకి బీజేపీ. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీ లో కలిసిన కనీసం 5గ్రామాలను వెనక్కి వచ్చేలా చూ డాలి. భద్రాచలంవద్ద ఉన్న 5గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసు కురా వడానికి జాగృతి తరపున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్త లంతా సిద్ధం కావాలని కవిత పేర్కొన్నారు. బిజెపి ప్రజలకోసం పనిచేసే పార్టీ అని రామచంద్ర రావు అన్నారు. పార్టీకికేబర్, లీడర్ ఉన్న పార్టీ అన్నా రు. కవిత పార్టీతో తెలంగాణకు ఒరిగేదేమీ లేదన్నారు.

# టీఆర్ఎస్ ఆవిర్భావంతో బీఆర్ఎస్‌కు షాక్

**తమ బ్రాండ్ పోవడంతో నేతల్లో ఆందోళన**



హైదరాబాద్,ఏప్రిల్25 : తెలంగాణలో మరో కొత్త పార్టీ పు రుడు పోసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీని ఆవిష్కరించారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మునీరాబాద్‌లోని అద్వయ కన్వెన్షన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌లో కవిత తన కొత్త పార్టీ పేరు 'తెలంగాణ రాష్ట్ర సేనగా అంటే టీఆర్ఎస్‌గా ప్రకటించారు. పార్టీ పేరు బీఆర్ఎస్‌కు షాక్ కు గురి చేసింది. శనివారం ఉదయం కవిత సర్వ మత ప్రార్థనలు చేశారు.బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి ర్యాలీగా బయల్దేరారు. గన్‌పార్కులో అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం నేరుగా సభా ప్రాంగణానికి చేరుకుని ఉదయం 10 గంటలకు పార్టీ పేరు ప్రకటిం చా రు. అనంతరం.. పార్టీ జెండా విష్కరించారు. ఈ పార్టీ పేరు బీఆర్ఎస్‌ను బిగ్ షాక్‌కు గురి చేసింది. ఇదిలా ఉం డగా.. పార్టీ ప్రకటించే సభా ప్రాంగణాన్ని తెలంగాణ కలలు ఉట్టిపడేలా డిజైన్ చేయడం ఆకట్టుకుంది. వరంగల్ కాక తీయ కళా తోరణం ఆకృతిలో ఏర్పాటు చేసిన ప్రధాన ద్వా రం, తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావు పులే, ఆచార్య జయశంకర్ విగ్రహా లను సైతం ఏర్పాటు చేశారు. ద్వారానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టారు. బీఆర్ఎస్‌ను మళ్లీ టీఆర్ఎస్‌గా మార్చే ఆలోచన ఉందని ఇటీవలే ఓ సందర్భంలో కెటిఆర్ అన్నా రు. ఇప్పుడు టీఆర్ఎస్ ఆవిర్భావంతో వారికి షాక్ తగిలి నట్లు అయ్యింది. అంతేగాకుండా తండ్రిని, అన్నను ఆమె టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పించారు. ఫాంహౌస్ వీడి కేసీఆర్ బయటకు రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుప డుతున్నా. కేసీఆర్ రాజకీయ పరిణితి కోల్పోయారు. ప్రజల కోసం కొట్లాడాల్సిన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఎక్కడ?. అధి కారం వచ్చాక ఆయన మమకారం కోల్పోయారు. మారిన మరబొమ్మ కేసీఆర్. మాటల మనిషి, మర మనిషి, మారిన మనిషి కేసీఆర్. ఎక్కడ కష్టం వచ్చినా ఆ సారురారు. గుంట నక్కల, తోడేళ్ల చేతిలో బందీ అయిన మనిషి. అదే మన కేసీఆర్ అయితే పాలమూరు దగ్గర కుర్చీ వేసుకుని మరీ ప నులు పూర్తి చేసేవారు. కేసీఆర్ మారతారేమో అని చూశా. ఇళ్లు, భూములు అమ్ముకుని రాష్ట్రం కోసం పోరా టం చేసిన ఉద్యమకారులను ఏంచేశారు. తెలంగాణ ఉద్యమ కారుల మీద కర్రలతో దాడులు చేసిన వారికి పదవులు ఇచ్చారు. ఉద్యమకారులకిమర్యాదఇచ్చారా?. కేసీఆర్ మారి పోయారు కాబట్టే నేను యుద్ధం చేస్తున్నా. మనకు ప్రాణాలు అడ్డం పెట్టి పోరాడే సైన్యం కావాలి. నేను ఏం తప్పు చేశా నని నన్ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాళేశ్వరం మీద మా ట్లాడితే సస్పెండ్ చేస్తారా?అవినీతి చేసిన పందికొక్కులని కేసీఆర్ పక్కనపెట్టుకున్నారు అంటూ విమర్శలు గుప్పించారు.

# మే9న ప్రధాని మోడీ పర్యటన

**రాష్ట్రంలో పలు ప్రాజక్టులకు ప్రారంభోత్సవాలు**



హైదరాబాద్,ఏప్రిల్25: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలో వచ్చే నెల 9వ తేదీన పర్యటిం చనున్నారు. ప్రధాని పర్యటనలో భాగంగా సికింద్రా బాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ నిర్వ హించే అవకాశం ఉంది. ఈ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారని తెలుస్తోంది. అలాగే ఇప్పటికే పూర్తయిన కొన్ని ప్రాజెక్టులను జాతికి అం కితం చేసే కార్యక్రమాలు కూడా ఉండే అవకాశ ము ంది. ముఖ్యంగా ఎంఎంటిఎస్ 2ను జాతికి అంకి తం చేసే అంశంఈ పర్యటనలో ప్రధానంగా ఉండొ చ్చని సమాచారం. హైదరాబాద్ నగర రవాణా వ్యవ స్థను మెరుగుపరిచే ఈ ప్రాజెక్ట్ ప్రజా ప్రయాణానికి కీలకంగా మారనుంది. అలాగే ఎయిమ్స్ బీబీనగర్ ఆస్పత్రిని కూడా జాతికి అంకితం చేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ ఆస్పత్రి తెలంగాణతో పాటు సమీప రాష్ట్రాల ప్రజలకు కూడా వైద్యసేవల్లో పెద్ద మార్పు తీసుకురా నుంది. ఇవే కాకుండా రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపనలు చేయ నున్నారని సమాచారం.రవాణా, కనెక్టివిటీ రంగాల్లో ఈ ప్రాజెక్టులు కీలకమని ప్రభుత్వ వర్గాలు భావిస్తు న్నాయి. ఇక మరో అంశంగా మల్లారెడ్డి యూనివ ర్సిటీ పర్యటన కూడా ప్రధాని షెడ్యూల్‌లో ఉండొ చ్చని చర్చ జరుగుతోంది. అయితే ఇది ఇంకా అధికా రికంగా ఖరారు కాలేదని తెలుస్తోంది. ప్రధాని మోదీ పర్యటన తెలంగాణ అభివృద్ధి ప్రాజెక్టుల ప్రారం భాలు, రవాణా మౌలిక సదుపాయాల విస్తరణ, ఆరోగ్య రంగంలో కొత్త సదుపాయాలపై కేంద్రీకృ తమై ఉండే అవకాశాలు ఉన్నాయి. ప్రధాని అధికా రిక షెడ్యూల్ పూర్తిగా ప్రకటించాల్సి ఉంది.

# తెలంగాణలో నేటి నుంచి సెల్ఫ్-ఎన్యుమరేషన్

- వెబ్‌సైట్ ద్వారా వివరాలు అందచేసే అవకాశం
- కులగణనతో పాటు జనగణన ఈసారి ప్రత్యేకం
- జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతీ హోళికెరి



హైదరాబాద్,ఏప్రిల్25:జనగణన-2027లో భాగం గా తెలంగాణలో 26 నుంచి సెల్ఫ్- ఎన్యుమరేషన్ కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతీ హోళికెరి తెలి పారు. సెల్ఫ్-ఎన్యుమరేషన్ ప్రక్రియ ఏప్రిల్ 26 నుంచి మే 10వ తేదీ వరకు కొనసాగుతుందని వివ రించారు. శనివారం హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆమె మీడియాతో మా ట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొదటి జనగణన ఇది అని పేర్కొన్నారు. డిజిటల్ పద్ధతిలో జరుగుతున్న తొలి జనగణన కూడా ఇదేనని తెలి పారు. జనాభా లెక్కల సేకరణ వివరాలను ఆమె మీడియాకు వివరించారు. స్వాతంత్ర్యం తర్వాత తొలిసారి కులగణన జరుగుతుండటం కూడా ఈ సారి జనగణనలో ప్రత్యేకమని వివరించారు. ము ఖ్యంగా మొదటిసారిగా జనగణన ప్రక్రియలో ఈసారి సెల్ఫ్-ఎన్యుమరేషన్ ప్రక్రియ పాటిస్తున్నా మని.. ప్రజలు నేరుగా జనగణనలో పాల్గొనేందుకు ఇది ఒక మంచి అవకాశమని ఆమె చెప్పారు. వెబ్ పోర్టల్ ద్వారా స్వచ్ఛందంగా జనగణనకు తమ వివ రాలను అందించవచ్చని తెలిపారు. సెల్ఫ్- ఎన్యు మరేషన్ అనేది తప్పనిసరి కాదని.. కేవలం ప్ర జలకు ఒక సౌలభ్యం మాత్రమేనన్నారు. తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటినీ లెక్కిస్తామని భారతీ హోళికెరి అన్నారు. ఆస్పత్రి, బడి, గుడి, గుడిసె, అద్దెభవనం ఇలా ఏదైనా జనగ ణన జరు గుతుందన్నారు. 'భవనంలో ఉన్న ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటాం. 2027 ఫిబ్రవరిలో రెండో దశ మొదలయ్యేలోగా అంతా సిద్ధం చేస్తాం. రెండోదశలో 2027 ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత సమా చారంసేకరిస్తాం. ఇళ్ల గణన కోసం బ్లాకులుగా విభజించి ఎన్యుమరేటర్లను కేటా యిస్తాం. మే 11 నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేట ర్లు ప్రతి ఇంటికి మార్కు చేస్తారు. ప్రతి భవనంలో ఎన్ని ఇళ్లు ఉన్నాయనేది మార్కు చేస్తారని ఆమె పేర్కొన్నారు.

# ఖచ్చితంగా ముఖ్యమంత్రిని అవుతా

**గన్‌పార్క్ వద్ద అమరులకు కవిత నివాళి**



హైదరాబాద్, ఏప్రిల్ 25 : చ్చితంగా ముఖ్యమంత్రి అయ్యి తీరుతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణలో కొత్త విప్ల వం మొదలైందని, ప్రజలు ఆశీర్వ దించాలని కోరారు. ఇవాళ పార్టీ ఆవిర్భావం సందర్భంగా.. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో భారీ సభ ఏర్పాటు చేశారు. ఆవిర్భావ సభకు ర్యాలీగా వెళ్తున్న కవితను మీడియా ప్రశ్నించగా..ఈ మేరకు సమాధానమిచ్చారు. అంతకు ముందు ఇంట్లో సర్వమత ప్రార్థనలు నిర్వహించిన కవిత..తన భర్త, కుటుంబ సభ్యుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనం తరం గన్‌పార్కు వద్దకు చేరుకొని తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించారు. అక్కడి నుంచి మునీరాబాద్‌కు ర్యాలీగా బయల్దేరారు.

# లిక్కర్ కేసులో సిట్ ముమ్మర దర్యాప్తు

**హైదరాబాద్‌లో మాజీమంత్రి కారుమూరి విచారణ**

హైదరాబాద్,ఏప్రిల్25 :వైసీపీ నేత, మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరావును సిట్ అధికా రులు శనివారం హైదరాబాద్‌లో విచారించారు. నాలుగు గంటల పాటు కారుమూరిని విచారించి స్టేట్ మెంట్ రికార్డ్ చేశారు. కారుమూరిని ఎస్పీ, ఇద్దరు డీఎస్పీలు విచారించారు. మద్యం రవాణా టెండర్ల జారీలో కారుమూరి పాత్రపై సిట్ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సిట్ ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావుని విచారిం చామని తెలిపారు. ఆయన వయసు 60 సంవత్సరాలు పైనే ఉండటంతో చట్టప్రకారం ఆయన కోరిన చోటే విచారిం చామని వెల్లడించారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఆయన స్టేట్‌మెం ట్‌ను రికార్డ్ చేశామని సిట్ ఎస్పీ చెప్పుకొచ్చారు. విచారణకు ఆయన సహకరించారని.. అవసరమైతే మరోసారి విచారిస్తామని తెలిపారు. మద్యం రవాణా, టెండర్లు సబ్ కాంట్రాక్టుల అవకత వకల విషయంలో కారుమూరిపై, ఆయన కుమారుడిపై కేసు నమో దైందని చెప్పారు. మద్యం రవాణా ద్వారా ప్రభుత్వ ఆదాయానికి రూ.200 నుంచి రూ. 250 కోట్ల వరకు గండి కొట్టినట్లు ఆయనపై ఆరోపణలు ఉన్నాయని అన్నారు. కారుమూరి కుమారుడు సునీల్‌ను సిట్ కార్యాలయంలోనే విచారిస్తామని స్పష్టం చేశారు. కోర్టు ఆదేశాల ప్రకారం సిట్ ముందు ఆయన కుమారుడు విచారణకు హాజరు కావాలని సూచించారు. అనారోగ్య కారణాలతో సునీల్ సమయం కోరారని..ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని సిట్ ఎస్పీ పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ ఉండి అవినీతిలో భాగస్వామ్యం



**ఇప్పుడు నీతి పలుకులు పలికితే ప్రజలు నమ్మరు**

**సిఎం రేవంత్‌ను విమర్శిస్తే ఓట్లు రాలవు**

**కవిత పార్టీపై ఎంపి చామల విమర్శలు**

హైదరాబాద్హైదరాబాద్,ఏప్రిల్25 : బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడే కవిత బయటకు వచ్చి పార్టీ పెట్టి ఉంటే ప్రజల్లో మంచి ఆదరణ వచ్చేదని కాంగ్రెస్ భువనగిరి లోక్‌సభ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పుకొచ్చారు. అధికారంలో ఉండగా అవినీతిలో భాగస్వామ్యం అయిన కవిత ఇప్పుడు పార్టీ పెట్టి ప్రజలను ఎలా నమ్మిస్తామని అనుకుంటు న్నారని ప్రశ్నించారు. కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై ఎంపి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర సేన పార్టీ పెట్టినందుకు ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. అమ్మగా జేబులు చూసి కాదని.. కడుపు చూసి పాలి స్తానని కవిత చెప్పారని ప్రస్తావించారు. శనివారం హైదరాబాద్ లో కిరణ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్న ప్పుడు జేబులు చూసి పరిపాలించారని కవిత చెప్పా రని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గతంలో టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారని ప్రస్తావిం చారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలం గాణను కేసీఆర్ హయాంలో దోపిడీ చేశారని ఎంపీ చామల ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలోని పదే ళ్లు కవిత ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. పంచుకునే వాటాల్లో తేడాలు వచ్చి ఆమె బయటకు వచ్చారనితెలంగాణ ప్రజలు భావిస్తున్నారని అన్నారు. కవిత ఇప్పుడు బయటకు వచ్చి సీఎం, సీఎం అని నినాదాలు చేయించుకుంటున్నారని విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డిని కర్కోటకుడు, హిట్లర్ అంటే కవితకు మార్కులు పడవని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీ, ఫ్యూచర్ సిటీ, ఉద్యోగాలు, మూసీ ప్రక్షాళన చేస్తున్నందుకు కర్కోటకుడు అయ్యారా...? అని ఫైర్ అయ్యారు. కవిత పార్టీ పెట్టుకోవచ్చని, పోరాటం చేయొచ్చని, ప్రజల్లోకి వెళ్లవచ్చని తెలి పారు. తెలంగాణను దోచుకోవడానికే ఆమె సీఎం కావాలని అంటున్నారా..? అని నిలదీశారు. కవిత నిర్మాణాత్మక రాజకీయాలు చేస్తే స్వాగతిస్తామని తెలి పారు. ఆమె తెల్లకాగితం కాదని.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎంపీగా, ఎమ్మెల్సీగా పని చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలను కవిత తప్పుదోవ పట్టిస్తున్నారని.. తెలంగాణ ప్రజలు ఆమెను నమ్మరని కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

# సంస్కరణలకు ముందు.. తరవాత దేశాన్ని అధ్యయనం చేశా







ముంబై,ఏప్రిల్25 : ఆర్థిక సంస్కరణలకు ముందు.. తర్వాత దేశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేశానని, సంస్కరణలకు అనుగుణంగానే విజన్ 2020 అమలు చేశామని ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు హైదరాబాద్ చూ స్తున్న అభివృద్ధి ఫలాలు అవేనని అన్నారు. టెక్నాల జీని అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా ముందు కెళ్లాలని చంద్రబాబు అన్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ అందించే ప్రతిష్ఠాత్మక ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమానికి ఏపీ సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును చంద్రబాబుకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 'పేదరికం నుంచి బయటపడేసేందుకు పీ4 తీసుకొ చ్చాం. ఈపథకం ఓగేమ్ ఛేంజర్. లక్షమంది మార్గ దర్శులు.. 10 లక్షల మందిని దత్తత తీసుకున్నారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా సాధికా రతచాలాముఖ్యమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో భారత్ అగ్రస్థాయి దేశంగా మా రుతుందనిచంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ రిఫార్మర్, పెర్ఫార్మర్, విన్నర్ అని ప్రశంసించారు. టైమ్స్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు స్వీకరించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ అవార్డు ద్వారా మరికొన్ని పెట్టు బడులు ఏపీకి వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకు న్నామని వివరించారు. ఏపీలో అనుమతుల వేగాన్ని పారిశ్రామిక వేత్తలు గుర్తిం చాలని కోరారు. వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో విస్తృత అవకాశాలు ఉన్నాయని వెల్లడిం చా రు. దేశంలో సంస్కరణలు అమలవుతున్నా యని.. ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని తెలిపారు. ఇది పెట్టుబడులకు కూడా మెరుగైన సమయమని చెప్పుకొచ్చారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానాల ద్వారా సుప రిపాలనఅందిస్తున్నామని సీఎంచంద్రబాబు వ్యా ఖ్యానించారు.ఏఐ డాక్టర్, ఏఐట్యూటర్, ఏఐ అగ్రానమి లాంటిసేవలు అందిస్తున్నామని తెలి పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో కేంద ప్రభుత్వ నిర్ణయం సరైనదేనని వ్యాఖ్యానించారు. లింగ సమానత్వం, మహిళలకు సమాన అవకాశం కల్పించేందుకు తీసుకువచ్చినబిల్లు ఇదని పేర్కొ న్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో నారీ శక్తి బిల్లును ప్రతిపక్షాలు ఎందుకు వ్యతిరేకించాయో తెలియని పరిస్థితి ఉందని చెప్పారు. దక్షిణాది రా ష్ట్రాలో ప్రస్తుతం ఉన్న సీట్ల కంటే 50 శాతం మేర సీట్లు పెరుగుతాయని ప్రస్తావించారు. నారీ శక్తి బిల్లు అమలైతే మహిళలకు, పురుషులకు ఎక్కు వ అవకాశాలు దక్కి ఉండేవని తెలిపారు. ఈ బిల్లు అమలు చేయకపోవడంతో మహిళలు అవకాశాలు కోల్పోయారని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. దేశంలోని మహిళలంతా గట్టిగా సంకల్పిస్తే ఈ బి ల్లు ఎలాగైనా అమలు అవుతుందని స్పష్టం చేశారు. పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తేనే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రగతిశీల ఆలోచనలు ఉన్న నాయకుడని అభివర్ణించారు. నిబంధనలను సరళీకృతం చేస్తూ పెట్టుబడులను మోదీ ప్రోత్సహి స్తున్నారని ప్రశంసించారు. పెట్టుబడులకు ప్రోత్సా హం అందిస్తేనే సంపద సృష్టి జరుగుతుందని వెల ్లడించారు. మూడు దశాబ్దాల క్రితం జనాభా నియం త్రణను గట్టిగా అమలు చేశామని వివరించారు. ఇప్పుడు జనాభా కొరతను ఎదుర్కొంటున్నామని సీఎం వ్యాఖ్యానించారు. అందుకే ఈ జనాభా నిర్వ హణ ప్రక్రియను చేపట్టాలనే పాపులేషన్ మేనేజ్ మెంట్ పాలసీ రూపొందించామని స్పష్టం చేశారు. డబ్బులు ఉంటే పరిశ్రమలు, ప్రాజెక్టులు పెట్టవ చ్చని. కానీ భవిష్యత్తులో జనాభాను సాధించలేమని చెప్పుకొచ్చారు. భారత ఫెర్టిలిటీ రేటు 1.9 శాతం ఉందని.. ఏపీలో అది 1.5 శాతం మాత్రమే ఉం దని.. అందుకే ఈ కార్యక్రమం చేపట్టామని వెల్లడిం చారు. భవిష్యత్తులో జనాభా ఉన్న దేశాలే అత్యంత సంపన్న దేశాలుగా మారుతాయని వివరించారు. ఈ నేపథ్యంలోనే ఏపీలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీని తీసుకువచ్చి అమలు చేయాలని నిర్ణయి ంచా మని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పరీక్షల్లో ఫెయిల్ అవుతానన్న భయంవిద్యార్థిని ఆత్మహత్య

మెదక్,ఏప్రిల్25 : పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అవుతానేమో అన్న భయంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మెదక్ జిల్లా కొత్తపల్లి తండాలో ఈ విషాద ఘటన జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. కొత్తపల్లి తండాకు చెందిన బానోత్ సాయిప్రియ (16) స్థానిక జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. ఈ ఏడాది జరిగిన పరీ క్షలకు హాజరైంది. అయితే పరీక్షలు అయిపోయినప్పటి నుంచి ఫె యిల్ అవుతానేమోఅని సాయిప్రియకు భయం పట్టుకుంది. దీంతో పరీక్షల అనంతరం దిగులుగా ఉండేది. ఇది గమనించి తల్లి ఆమె కుధైర్యం చెప్పింది. ఫెయిల్ అయిన ఫర్వాలేదని చెప్పింది. అయి నప్పటికీ సాయిప్రియ టెన్షన్ పడుతూనే ఉంది. ఈ క్రమంలోనే శు క్రవారం కుటుంబసభ్యులు ఎవరూ ఇంట్లో లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. ఇది గమనించిన సాయిప్రియ సోదరుడు తల్లికి చెప్పాడు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# తండ్రి పిట్టల దొర..బిడ్డ పిట్టల దొరసాని

**కవితకు రాజకీయ సమాధి కట్టిందే బిజెపి**

**మీడియా సమావేశంలో నిజామాబాద్ ఎంపి అర్వింద్**




హైదరాబాద్,ఏప్రిల్25 : సామా జిక తెలంగాణ రాలేదు కాబట్టే.. ప్రజలు బీఆర్ఎస్ పార్టీని కాదని బీజేపీని గెలిపించారని నిజామా బాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తెలిపారు. నాం పల్లి లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పిట్టల దొరను చూశారని.. ఇప్పుడు పిట్టల దొరసానిని చూస్తారని వ్యంగ్యంగా విమర్శించారు. కవితకు బీజేపీ రాజ కీయ సమాధి కట్టిందని గుర్తు చేశారు. శనివారం కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ పేరు ప్రకటించారు. ఈ సందర్భంగా కవిత పలు వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బీజేపీ మద్దతు లేకుండా వచ్చిందా? అంటూ కవితను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఇండియా- పాకిస్తాన్ విభజన ప్రక్రియలో ఎంతో మంది చనిపో యారని వివరించారు. వీళ్లు ప్రకటించి వెనక్కి తీసు కున్నారు కాబట్టే.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అనేక మంది చనిపోయారని చెప్పారు. ఇదే విషయంపై బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో ప్రస్తావిం చారని పేర్కొన్నారు. తేజస్వి వ్యాఖ్యలను బీఆర్ఎస్ కళ్ళద్దాలతో చూడకండంటూ రాజకీయ పార్టీల నేత లకు ఆయన స్పష్టం చేశారు. అజారుద్దీన్ అదృష్టం బాగుందని.. అందువల్ల ఆయన మంత్రి అయ్యార న్నారు. గవర్నర్ తీసుకున్న నిర్ణయం వల్ల అజారుద్దీన్ ఎమ్మెల్సీ అయ్యారని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు. పిట్టల దొర క్యారెక్టర్ కేసీఆర్ అయితే.. పిట్టల దొర సాని క్యారెక్టర్ కవితది అన్నారు. సామా జిక తెలం గాణ రాలేదు కాబట్టే ప్రజలు వాళ్లను ఓడిం చి బీజేపీ ని గెలిపించారన్నారు. ఆమెకు రాజకీయ సమా ధి కట్టింది బీజేపీ అని చెప్పారు. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తుంది.. అనేది ప్రజలు ఆలోచిం చాలని పిలుపునిచ్చారు. 12 ఏళ్ల పాలనలో నరేంద్ర మోడీ అవినీతి రహిత పాలన అందించారని చెప్పారు.

# హైకోర్టు సిజెగా జస్టిస్ లీసా గిల్

**లోక్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్**

**అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు**



అమరావతి,ఏప్రిల్25 : ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ ప్రమాణస్వీకారం చేశారు. లోక్‌భవన్‌లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్.. ఆమెతో ప్రమాణం చేయించారు. జస్టిస్ లీసా గిల్ స్వస్థలం చండీగఢ్. అక్కడ కార్మెల్ కాన్వెంట్ స్కూల్‌లో పాఠశాల విద్య, ప్రభుత్వ మహిళా కాలేజీలో హ్యుమానిటీస్‌లో డిగ్రీ చదివారు. పంజాబ్ యూనివర్సిటీలో ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం పూర్తిచేశారు. 1990లో న్యాయవాదిగా పేరు నమోదుచేసుకొని పంజాబ్-హరియాణా హైకోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించారు. సివిల్, క్రిమినల్, రెవెన్యూ, రాజ్యాంగపరమైన కేసుల ద్వారా అన్ని రంగాల్లో అనుభవం గడించారు. సుదీర్ఘకాలం చండీగఢ్‌కు, పలు ప్రభుత్వరంగ బోర్డులకు, కార్పొరేషన్లకు ప్రాతినిధ్యం వహించారు. 2014 మార్చి 31న పంజాబ్-హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఇదిలావుంటే లీసాగిల్‌కు సిఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. తొలి మహిళా చీఫ్ జడ్జిగా ఎపికి రావడం గర్వకారణమని అన్నారు.

# (మొదటిపేజీ తరువాయి)

## మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లుపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్య మంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు.ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్టాల్లోనూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించడని అమిత్ షా హామీనిచ్చారు.



## మమత, మోడీ..ఇద్దరూ ఇద్దరే

చేస్తే.. మోదీ దేశాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్నది ఎన్నికల పోరాటం కాదని.. సిద్ధాంతాల పోరాటమని అన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ఐక్యత-సౌభ్రాతృత్వం..మరోవైపు భాజపా-ఆర్‌ఎస్ఎస్‌ల ద్వేషం-హింస మధ్య పోరాటం జరుగుతోందన్నారు. హుగ్లీ జిల్లాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ భక్తుడిని అని చెప్పుకుంటూ ప్రధాని మోదీ దేశాన్ని అమ్ముకుంటు న్నారని రాహుల్ మండిపడ్డారు. ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో ద్వేషాన్ని, భయాన్ని వ్యాపింప జేస్తారన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలకు అన్ని రాష్ట్రాలు లోబడి ఉండాలని భాజపా యత్నిస్తోందన్నారు. ఆ పార్టీ పేదల గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. ధనికుల లబ్ది కోసమే పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో సామాన్యుల పురోభివృద్ధి కోసం తీసుకొచ్చిన మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి అస్తవ్యస్తం చేస్తోందన్నారు.

## తొలి ప్రైవేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1

కోటకు పంపారు. హైదరాబాద్‌కు చెందిన స్పేస్‌టెక్ స్టార్టప్ స్కైరూట్ ఏరోస్పేస్ అభివృద్ధి చేసిన విక్రమ్-1 భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ కమర్షి యల్ ఆర్బిటల్ రాకెట్. 2025 నవంబర్‌లో ఈ రాకెట్ ను ఆవిష్కరించారు. 480 కిలోల బరువున్న ఉపగ్రహాలను తక్కువ భూ కక్ష్యలోకి తీసుకెళ్లగలదు దీనిని పూర్తిగా కార్బన్ ఫైబర్‌తో నిర్మించడం విశేషం. ఇది 3ఆ ప్రింటెడ్ ఇంజన్‌లను కలిగి ఉంది.. పూర్తిగా కార్బన్-÷బైర్ బాడీ రాకెట్. కార్బన్ఫ్‌బైర్ వాడటం వలన ఇది తేలికగా, బలంగా ఉంటుంది. సుమారు 300 - 480 కిలోల బరు వున్నఉప గ్రహాలను 500 కిలోమీటర్ల లో ఎర్త్ ఆర్బిట్ లోకి ప్రవేశపెట్టగలదు. 2026 లో త్వరలో అంత రిక్షంలోకి వెళ్లనుంది. భారత అంతరిక్ష పితామహుడు విక్రమ్ సారాభాయ్ పేరు మీద ఈ రాకెట్‌కు 'విక్రమ్-1'అని పేరుపెట్టారు. ఇది పూర్తి స్వదేశీ సాంకేతికత తో, 100శాతం భారతదేశంలోనే తయారైంది.

## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

అధికారులకు అభినం దనలుతెలిపారు. వచ్చేఏడాదిమరో 5,000 వీఓభవనాలను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. 'అమ్మకు అక్షర మాల' ద్వారా ఇప్పటివరకు 6.5 లక్షల మహిళలకు అక్షరజ్ఞానం కల్పించామని వెల్లడించారు. త్వరలో మరో 6.5లక్షల మహిళలకు గ్రామాల్లోనే విద్యాబోధన కల్పిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘాలు.. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతల నిరోధంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

## మరో 47మంది అజ్ఞాత మావోల లొంగుబాటు

మొత్తం 32 ఆయుధాలు, అలాగే 515 తూటాలు పోలీసులకు సమర్పించినట్లు డీజీపీ వెల్లడించారు. వీటిలో ఎకె-47, పలు రకాల రైఫిల్స్‌తో పాటు పిస్టల్స్, రివాల్వర్, మస్కెట్ గన్స్ వంటి వివిధ రకాల ఆయుధాలు ఉన్నాయి.తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పునరావాస విధానం కారణంగా ఈ మావోయిస్టు కేడర్లు లొంగుబాటుకు ముందు కొచ్చారని చెప్పారు. దక్షిణ బస్తర్ డివిజన్ ప్రస్తుతం పూర్తిగా నిర్వీర్య స్థితికి చేరిందని కూడా డీజీపీ వ్యా ఖ్యానించారు. లొంగిపోయిన వారిలో ఖఉం బెటాలియన్‌కు చెందిన 4 మంది, ఆఐ÷ూజిఅకు చెందిన 28 మంది,అలాగే 9వ,30వ ప్లాటూన్‌లకు చెందిన 15 మంది ఉన్నారని వివరించారు. ఇక తెలం గాణకు చెందిన కొంతమంది కీలక మావోయిస్టు నాయకులు ఇంకా అజ్ఞాతంలో ఉన్నారని డీజీపీ శివధర్‌రెడ్డితెలిపారు.వారిలో లక్ష్మణరావు (గణపతి), పసునూరి నరహరి (సంతోషం), జాడి రత్నాభాయ్ (సుజాత), వార్త శేఖర్ (మంగు) ఉన్నారని పేర్కొన్నారు. వీరిని కూడా లొంగిపోవాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు.మావోయిస్టుఉద్యమంపై తెలంగాణలో భద్రతా బలగాల చర్యలు మరింత ప్రభావం చూపుతున్నా యని డీజీపీ తెలిపారు. నజీవన స్రవంతిలో చేరి తెలంగాణ ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం ద్వారా లభించే అన్ని ప్రయోజనాలను పొందాలని డీజీపీ విజ్ఞప్తి చేశారు. గత రెండేళ్లలో తెలంగాణ పోలీసుల సమర్థవంతమైన పనితీరు వల్ల మొత్తం 818 మంది మావోయిస్టులు లొంగిపోగా, వారి నుంచి 334 ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న మెరుగైన పునరావాస ప్యాకేజీలు, పోలీసులు సాగిస్తున్న అవగాహన కార్యక్రమాల వల్ల అడవి బాట పట్టిన వారు తిరిగి ఇంటికి చేరుకుంటున్నారని చెప్పుకొచ్చారు. ఈ భారీ లొంగుబాటుతో రాష్ట్రంలో మావోయిస్టు ప్రభావం మరింత తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

## అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్ధమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారు. అంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ,తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించ నున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొననున్నారు.

## రైతు భరోసా ఏమైంది... బోనస్ ఎటు పోయింది



కనీసం ఒక్క అధికారి కూడా బాధ్యతగా ఉండకపోవడం పరాకాష్ట అని,ఇది అధికారుల నిర్లక్ష్యం కంటే ప్రభుత్వ బాధ్యతారాహిత్యమేనని ఎద్దేవా చేశారు. వెంటనే కేంద్రాల్లో కాంటాలు ఏర్పాటు చేయాలని, మిల్లుల కేటాయింపు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో సాగునీరు అందక, కరెంటు రాక రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిలువుటద్దమని అన్నారు .?రైతు భరోసా ఎటుపోయింది? క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ హామీ ఏమైంది? అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. రైతు కళ్లల్లో నీళ్లు వస్తుంటే ముఖ్యమంత్రి ఆ నీళ్ల ను చూడలేకపోతున్నారా అని మండిపడ్డారు. రైతు లు అధైర్యపడకండి, బీఆర్ఎస్ మీ వెంటే ఉందని అంటూ భరోస ఇచ్చారు. ఎండిపోయిన ప్రతి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం ఇచ్చే వరకు ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వబోమని హెచ్చరించారు. అసెంబ్లీ వేదికగాను, ప్రజా క్షేత్రంలోనూ రైతుల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు .

## ఎపిలో పలు చోట్ల పెట్రోల్ బంకుల్లో నో స్టాక్




- బారులు తీరిన వాహనదారులు
- పెట్రోల్, జీజిల్ కోసం అగచాట్లు

**అమరావతి,ఏప్రిల్25 :** ఆంధ్రప్రదేశ్‌లో పలు జిల్లాల్లో పెట్రోల్, డీజిల్ కొరత తీవ్రరూపం దాల్చింది. ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లాతో పాటు మరికొన్ని జిల్లాల్లో అనేక పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిచ్చాయి. దీంతో ఇంధనం కోసం వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉందని సమాచారం. పలు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు పూర్తిగా అయిపోవడంతో వాహనదారులు బంకుల వద్ద నిరాశగా వెనుదిరుగుతున్నారు. కొన్నిచోట్ల బంక్ సిబ్బందితో వాహనదారుల మధ్య వాగ్వాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఈ పరిస్థితికి ప్రధాన కారణంగా ఆయిల్ కంపెనీలు అప్పు ప్రతిపాదికన ఇంధన సరఫరాను నిలిపివేయడమేనని తెలుస్తోంది. పెండింగ్ బకాయిలు చెల్లిoచిన తర్వాతే సరఫరా పునరుద్ధరిస్తామని ఆయిల్ కంపెనీలు స్పష్టం చేసినట్లు సమాచారం. పాత బకాయిల చెల్లింపుల్లో జాప్యం కారణంగా ఈ సంక్షోభం ఏర్పడిందని తెలుస్తోంది. ఇక నష్టాలు, పరిశ్రమల్లో వినియోగం తగ్గుదల కూడా సరఫరాపై ప్రభావం చూపినట్లు చెబుతున్నారు. కొండపల్లి పారిశ్రామికవాడ సమీపంలో భారీ సంఖ్యలో ట్యాంకర్లు నిలిచిపోయాయి. ఫిల్లింగ్ స్టేషన్ల వద్ద వందల సంఖ్యలో ట్యాంకర్లు స్టాండ్‌స్టిల్‌లో ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాలకు కూడా సరఫరా అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. దీంతో రవాణా, పరిశ్రమలు, వ్యవసాయం రంగాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇంధన సంక్షోభంపై నిన్న విజయవాడలో సివిల్ సప్లైస్ అధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, ఏపీ పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ సంయుక్త సమావేశం నిర్వహించారు. చర్చలు సఫలమయ్యాయని, నిరంతర సరఫరా కొనసాగుతుందని ఆయిల్ కంపెనీలు తెలిపినట్లు డీలర్స్ అసోసియేషన్ పేర్కొంది. అయితే సమావేశం తర్వాత కూడా పలు బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపిస్తుండటంతో ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. సమస్యను వెంటనే పరిష్కరించి సాధారణ సరఫరా పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అటు అంబేద్కర్ కోనసీమ జిల్లాలో డీజిల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. పలు పెట్రోల్ బంకుల వద్ద డీజిల్ కోసం వినియోగదారులు, రైతులు, వాహనదారులు టిన్నులతో బారులు తీరుతున్నారు. ముఖ్యంగా వ్యవసాయ పనుల సీజన్‌లో ఈ కొరత రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ప్రస్తుతం జిల్లాలో వరి పంట కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. రైతులు వరి కోత యంత్రాల సహాయంతో పంట మాసూళ్లలో నిమగ్నమై ఉన్నారు. అయితే కోతయంత్రాలకు అవసరమైన డీజిల్ బంకుల్లో అందుబాటులో లేకపోవడంతో కోతపనులుఅంతరాయం కలుగుతున్నాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేని నేపథ్యంలో రైతులు పండించిన పంటను ఎలాగైనా కాపాడుకోవాలని ప్రయత్నిస్తున్నారు.ఇదే సమయంలో డీజిల్ కొరత మరింత ఇబ్బందులు తెచ్చి పెడుతోంది. ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేసిన రైతులు వరి కోత కోసం యంత్రాలపై ఆధారపడుతున్నారు. ఇప్పుడు వాటికి ఇంధనం దొరకకపోవడంతో తీవ్ర ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు.

## పెట్రో కొరతపై సిఎం అత్యవసర సమీక్ష

**తక్షణం సమస్యను పరిష్కరించాలని ఆదేశం**

**పెట్రో డీలర్లతో మాట్లాడిన అధికారులు**



**అమరావతి,ఏప్రిల్25:** రాష్ట్రంలో ఇంధన కొరతతో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూసివేత అంశంపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల్లో పరిస్థితులు, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై అధికారులతో సీఎం మాట్లాడారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎస్ సాయి ప్రసాద్, పౌరసరఫరాలశాఖ అధికారులకు ఆదే శాలుజారీచేశారు.జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసు కునిప్రజలకుఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశిం చారు.పెట్రోల్‌బంకుల యజమానులు, ఆయిల్ కం పెనీలతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్క రించాల ని అధికారులకు సీఎం చంద్రబాబు సూచి ంచారు. సీఎం ఆదేశాలతో వెంటనే స్పందించిన అధికారు లు..ఇంధనసరఫరాపై పెట్రోలియం డీలర్స్ అసోసి యేషన్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. తక్షణం స్టాక్ లేని బంకుల వివరాలు అందించాలని అధికారులు ఆదేశించారు. దీంతో జిల్లాల అధ్యక్షులకు రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ సమాచారం పంపిం చింది. స్టాక్ సమస్యఉంటే తక్షణం టోల్‌ఫ్రీ నం.19 67కు కాల్‌చేయాలని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సూచి ంచారు. టోల్‌ఫ్రీకి ఫోన్ చేసి వివరాలు నమోదు చేయాలనిఆదేశించారు.గతఏప్రిల్ కంటేపది శాతం అదనపు సరఫరాకు ఆయిల్ కంపెనీలు అంగీకారం తెలిపాయి. పెట్రోల్ డీలర్ల నుంచి ఏపీ ఎఫ్‌పీటీ అధ్యక్షుడు రావిగోపాలకృష్ణ వివరాలు సేకరి స్తున్నా రు.ఆయిల్ కంపెనీల సరఫరా తీరుపై క్షేత్ర స్థాయి నివేదిక సమర్పణకు చర్యలు చేపట్టారు. పౌర సర ఫరాలశాఖ కమిషనర్‌కు నివేదిక సమర్పించేం దు కు అసోసియేషన్ ప్రతినిధులు కసరత్తు చేస్తున్నారు.

## ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు

**పోలవరం ద్వారా గోదావరి జలాల తరలింపు**

**అనకాపల్లి పరిశ్రమలకు ఇదే ఆధారం**

**మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి**



**కాకినాడ,ఏప్రిల్25 :** ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు తీర్చడంలో గోదావరి జలాలు ఎంతో కీలకమని మంత్రి నిమ్మల రామా నాయుడు అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలా లు తరలించేందుకు పోలవరం ఎడమ కాలువే ప్రధాన ఆధారమన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి సమస్య లేకుండా గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా అన్నవరంలో పంపా ఆక్విడక్ట్ వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు. ఆరెంపూడి, గవరయ్య కోనేరు గ్రామాల దగ్గర హైవే క్రాసింగ్ వంతెనల నిర్మాణ పనులనూ మంత్రి నిమ్మల పర్యవేక్షించారు. అనంతరం తుని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో పోల వరం ఎల్ఎంసీ పనుల పురోగతిపై అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించారు. జూన్ నాటికి మొదటి దశ పనులు పూర్తి చేసి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. నేషనల్ హైవేల క్రాసింగ్ దగ్గర వంతెనల నిర్మాణ పనులు వేగవం తం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పనులు ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదని అధికారులు, ఏజెన్సీలను మంత్రి సున్నితంగా హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు గోదావరి జలాలు కీలకమన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించడానికి పోలవరం ఎడమ ప్రధాన కాలువే ఆధారమన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి సమస్య లేకుండా ఈ నీటిని అందిస్తామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరం ఎడమ కాలువ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల ఆరోపించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులను ప్రీ క్లోజర్ చేసి ఉత్తరాంధ్ర ప్రజలపై జగన్ గత ప్రభుత్వం కక్ష్య కట్టిందని మండిపడ్డారు. పోలవరం ఎడమ కాలువ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుంచి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు నాడు జగన్ గండికొట్టారని మంత్రి నిమ్మల ఆగ్రహించారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యతగా పోల వరం ప్రాజెక్టును సందర్శిస్తే, రెండో ప్రాధాన్యతగా లెఫ్ట్ కెనాల్ పనులను పరిశీలించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం రూ.1,460 కోట్లు ఖర్చు చేసి జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తీసుకెళ్లేలా పనులు పూర్తి చేస్తున్నట్లు మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఇప్పటివరకూ పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు 76 శాతం పూర్తి చేశామన్నారు. కుమ్మరి లోవలోని 472 కుటుంబాలకు తమ ప్రభుత్వం రూ.30.38 కోట్ల పరిహారం అందించినట్లు వెల్లడిం చారు. పోలవరం ఎడమ కాలువ మొద టి నుంచి తుని వరకు ఉన్న 110 మైనర్ ఇరిగేషన్ ట్యాం కులు నింపి 28,557 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. పిఠాపురం అప్ టేక్ స్లూయిస్ నిర్మాణం పూర్తయితే 67,674 ఎకరాల ఏలేరు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని నిమ్మల తెలిపారు. ఎడమ ప్రధాన కాలువ ప్రవహించే మార్గమధ్యంలో ఉన్న 143 గ్రామాలకు చెందిన 5.23 లక్షల మంది జనాభాకు తాగునీటి సౌకర్యం లభిస్తుందన్నారు. పాయకారావుపేటకి ఎగువన ఉన్న 98 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండటం ద్వారా 48,368 ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## అస్వస్థకు గురైన గవర్నర్ నజీర్

**మణిపాల్ ఆస్పత్రిలో పరీక్షలు..డిశ్చార్జ్**

**లోక్‌భవన్‌కు వెళ్లి బాబు పరామర్శ**

**విజయవాడ,ఏప్రిల్25 :** ఆంధ్రప్రదేశ్ గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్ అస్వస్థతకు గురయ్యారు. కడుపులో తీవ్ర నొప్పి రావడంతో ఆయనను విజయ వాడలోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. గవ ర్నర్ అబ్దుల్ నజీర్.. బెంగళూరు నుంచి విజయ వాడకు రావాల్సి ఉండగా, ఆయన ప్రయాణిస్తున్న విమానం ఆలస్యమైంది. రాత్రి 12 గంటలకు చేరు కోవాల్సిన విమానం ఆలస్యంగా అర్ధరాత్రి 2 గం టల సమయంలో విజయవాడకు చేరుకుంది. అనం తరం విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో తెల్ల వారుఝామున సుమారు 4:30 గంటలకు గవర్న ర్‌కు కడుపులో నొప్పి ప్రారంభమైంది. వెంటనే అప్ర మత్తమైన సిబ్బంది ఆయనను ఆస్పత్రికి తరలిం చారు. వైద్యుల పర్యవేక్షణలో గవర్నర్ ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. వైద్య పరీక్షల అనంతరం మాణిపాల్ ఆసుపత్రి నుంచి తన నివాసానికి చేరుకున్నారు. గవర్నర్ అబ్దుల్ నజీర్.. జర్నీ ప్రభావం, అర్ధరాత్రి ఆలస్యం కావడం లాంటి చిన్న కారణాల వలన అస్వస్థతకు గురైనట్టుగా తెలుస్తోంది.. అయితే కిడ్నీ లో రాళ్లు ఉన్నాయని, ఆపరేషన్ చేయాల్సి ఉంటుం దని ఆసుపత్రి వైద్యులు సూచించినట్లు తెలుస్తోంది. గవర్నర్ వైద్య పరీక్షల్లో కిడ్నీలో రాళ్లు ఉన్నట్లు గుర్తించినవైద్యులు.. శస్త్రచికిత్స ద్వారా వాటిని తొలగించాలని సూచించారు. ఇవాళ ముఖ్యమైన కార్యక్ర మాలు ఉన్నాయని చెప్పిన గవర్నర్.. మరోసారి ఆసుపత్రికి వస్తానని చెప్పి వెళ్లిపోయారు.విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లోక్ భవన్‌కు వెళ్లారు. రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్‌తో సీఎం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. స్వల్ప అస్వస్థత కారణంగా గవర్నర్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన విషయం తెలిసి, లోక్ భవన్‌కు చేరుకున్న సీఎం.. గవర్నర్‌ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గవర్నర్ త్వరగా కోలుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

## డ్రగ్స్‌పై ఉక్కుపాదం

**ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా**

**అమరావతి,ఏప్రిల్25 :** డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు అతి త్వరలో ఈగల్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. శనివారం మంగళగిరిలో ఈగల్ హెడ్ క్వార్టర్స్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఏడాదిన్నర క్రితం ఈగల్ వింగ్‌ను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశామన్నారు. పని తీరుతో ఈగల్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఈగల్‌ను ప్రీమియర్ ఆర్గనైజేషన్‌గా తీర్చిదిద్దుతున్నా మన్నారు. గంజాయి పెం పకం, ఉత్పత్తిను నిరోధించేందుకు.. అలాగే ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టెన్సెస్) అమలు చేయడంలో ఈగల్ ముందుందని వివరించారు. గతంలో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ తరహా లోనే ఈగల్ కూడా బాగా రాణిస్తుందని ఈ సందర్భంగా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి సాగు జీరో చేయగలి గారని చెప్పారు. భవిష్యత్తులో ఈగల్ టీం మరింత యాక్టివ్‌గా పని చేస్తుందని పేర్కొన్నారు. డ్రోన్లు, శాటిలైట్లతో గంజాయి నిర్మూలన చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం గంజాయి, డ్రగ్స్ వినియోగించే వారిపై ఫోకస్ పెడుతున్నామని ఏపీ డీజీపీ తెలిపారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నా మన్నారు. డ్రగ్స్, గంజాయిని ఎవరు వినియోగిస్తున్నారు? ఎందుకు వినియోగిస్తున్నారనే కోణంపై దృష్టి సారించామని పేర్కొన్నారు. మొదటి దశలో 10 వేల టెస్టింగ్ కిట్స్ వినియోగించామన్నారు. అలాగే డ్రగ్స్ వినియోగించే వారు.. పేమెంట్స్ ఎలా చేస్తున్నారు? ఎక్కడ నుంచి వాటిని తీసుకు వస్తు న్నారు? అనే విషయాలను కూడా పరిశీలిస్తున్నామని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరించారు. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ లక్ష్యంగా ఈగల్‌చర్యలు చేపడుతుందని చెప్పారు. ఇంటర్ స్టేట్ డ్రగ్ నెట్ వర్క్‌లపై ప్రత్యేకదృష్టి సారించామని తెలిపారు. 13 కొత్త ఎన్‌డీపీఎస్ కోర్టుల ఏర్పాటుపై ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొ న్నారు.

## యవనికపై కొత్త పార్టీ

కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేక పోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలోనేనుకూడా ఒకభాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు.తెలంగాణసాధించినందుకుచాలాగర్వపడుతున్నా. జన్మధన్యమైం దని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అ న్నారు. మా పని తీరుఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యంఉండాలి.బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాల్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషికాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది. మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

# నేటి నుంచే 'డిజిటల్' జనగణన




- మీ వివరాలను మీరే నమోదు చేసుకోవచ్చు!
- నేరుగా సిస్టమ్‌లో ఎంటర్ చేసే అవకాశం
- ఒక మొబైల్ నంబర్‌తో ఒకే కుటుంబ వివరాల నమోదు
- సెన్సస్ డైరెక్టర్ భారతి హోళికేరి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వీ. కర్ణన్

**బలగం టీవి, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 2027 జనగణన నిర్వహణకు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. 2027 జనగణనపై జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సెన్సస్ డైరెక్టర్ భారతి హోళికేరి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వీ. కర్ణన్ సెన్సస్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సుమారు 16 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి జనగణన ఇది కావడం విశేషం. నేడు ఏప్రిల్ 26 నుంచి మే 10వ తేదీవరకు సెల్ఫ్ ఎన్నుమరేషన్ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా సెన్సస్ డైరెక్టర్ మాట్లాడూతూ మే 10 వరకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వీయ నమోదు) చేసుకోవచ్చన్నారు. ఈసారి జనగణన పూర్తిగా డిజిటల్ రూపంలో జరుగుతుందని, గతంలో మాదిరిగా కాగితాలపై రాసి ఆ తర్వాత సిస్టమ్‌లో ఎంటర్ చేసే విధానానికి స్వస్తి పలికినట్టు భారతి హోళికేరి తెలిపారు. ప్రజలు నేరుగా 'ంవ.షవఅంబం.స్త్రశీజ.అఅ- పోర్టల్‌లో వివరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ వెబ్‌సైట్ ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఒక మొబైల్ నెంబర్‌తో ఒకే కుటుంబ వివరాలను నమోదు చేయాల్సిఉంటుందన్నారు. ఇంటి యజమాని పేరును ఒకసారి ఎంటర్ చేస్తే మార్చుకోవడానికి వీలుండదని, జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. జనగణనలో మొత్తం 33 ప్రశ్నలుంటాయన్నారు. ఇది రెండు దశల్లో జరుగుతుందన్నారు. హౌస్ లిస్టింగ్‌లో మొదటగా ఇండ్లు, అపార్ట్‌మెంట్లు, గుడిసెలు, కాలేజీలు ఇలా ప్రతీ ఆస్తిని గుర్తిస్తారని, ప్రతీ ఇంటికి ఒక నెంబర్ కేటాయిస్తారన్నారు. కుటుంబ సభ్యుల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తారని, ఆ వివరాలను రహస్యంగా ఉంచుతామన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వారు వారికే వచ్చే 'ఐడీ'ని ఎన్యూమరేటర్‌కు చూపించాలన్నారు. దాని ఆధారంగా ఏవైనా మార్పులు (చేర్పులు/తొలగింపులు) ఉంటే వారు సరిచేస్తారన్నారు. అనంతరం జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ మాట్లాడుతూ హైదరాబాద్ నగర వ్యాప్తంగా 21,866 ఎన్యూమరేటర్ బ్లాక్‌లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రిన్సిపల్ సెన్సస్ ఆఫీసర్‌గా జీహెచ్‌ఎంసీ కమిషనర్ వ్యవహరిస్తుండగా అదనపు సెన్సస్ అధికారులుగా సీఎంసీ, ఎంఎంసీ కమిషనర్లు బాధ్యతలు తీసుకుంటారన్నారు. 300 వార్డులను యూనిట్లుగా తీసుకుని లెక్కలు సేకరిస్తారన్నారు. హైదరాబాద్ నగరంలో విద్యావంతుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవాలని కమిషనర్ కోరారు. ప్రభుత్వ భవిష్యత్తు ప్రణాళికలు, సంక్షేమ పథకాల రూపకల్పనలో ఈ జనగణన గణాంకాలు అత్యంత కీలకం కానున్నాయి. కాబట్టి ప్రతి పౌరుడు బాధ్యతగా ఇందులో పాల్గొని సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. అనంతరం సెన్సస్ క్యాలెండర్‌ను, కప్‌ను విడుదల చేశారు.

# పదో తరగతి విద్యార్థిని ఆత్మహత్య

- ఫెయిల్ అవుతాననే దిగులుతో బలవన్మరణం
- మెదక్ జిల్లా కొత్తపల్లి తండాలో విషాదం



**బలగం టీవి, నల్గొండ**

పదో తరగతి ఫలితాల భయం ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. పరీక్షల్లో ఫెయిల్ అవుతానేమో అన్న ఆందోళనతో ఓ విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మెదక్ జిల్లాలో తీవ్ర విషాదాన్ని నింపింది. పోలీసులు మరియు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

జిల్లాలోని కొత్తపల్లి తండాకు చెందిన బానోత్ సాయిప్రియ (16) స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ఇటీవల జరిగిన వార్షిక పరీక్షలకు ఆమె హాజరైంది. అయితే, పరీక్షలు ముగిసినప్పటి నుంచి ఫలితాల విషయంలో సాయిప్రియ తీవ్ర ఆందోళనకు గురైంది. తాను ఉత్తీర్ణత సాధించలేనేమో అన్న భయంతో గత కొద్దిరోజులుగా దిగులుగా గడుపుతోంది. కుమార్తె పరిస్థితిని గమనించిన తల్లి.. "ఫెయిల్ అయినా పరవాలేదు, ధైర్యంగా ఉండు" అని సర్దిచెప్పినప్పటికీ ఆమె మనస్తాపం వీడలేదు.

**ఇంట్లో ఎవరూ లేని సమయంలో..**

శుక్రవారం కుటుంబ సభ్యులు పని నిమిత్తం బయటకు వెళ్లిన సమయంలో సాయిప్రియ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. కొద్దిసేపటి తర్వాత గమనించిన ఆమె సోదరుడు వెంటనే కేకలు వేస్తూ తల్లికి సమాచారం అందించాడు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పంచనామా నిర్వహించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షల ఫలితాల రాకముందే భయంతో ప్రాణాలు తీసుకోవడంతో కొత్తపల్లి తండాలో విషాద ఛాయలు అలముకున్నాయి. చిన్న వయసులోనే సాయిప్రియ ఇలాంటి కఠిన నిర్ణయం తీసుకోవడం పట్ల గ్రామస్థులు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

- చిన్నారులు, గర్భిణులకు పోషకాహారం తప్పనిసరి
- మెదడు అభివృద్ధికి మొదటి ఆరేళ్లు కీలకం
- మంచిర్యాల కలెక్టర్ కుమార్‌దీపక్



**బలగం టీవి, మంచిర్యాల**

చిన్నారులు, గర్భిణుల ఆరోగ్యాన్ని సంరక్షించడంలో భాగంగా పౌష్టికాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్ పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్‌లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'పోషణ్ పక్వాడా' (8వ విడత) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల ఎదుగుదలలో మొదటి ఆరు సంవత్సరాలు అత్యంత కీలకమని, ఈ సమయంలో మెదడు అభివృద్ధి వేగంగా జరుగుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆటపాటలతో కూడిన విద్యను ప్రోత్సహిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి, గ్రాడ్యుయేషన్ ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్‌ఖాన్, డీఎంహెచ్‌వో అనిత తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల: జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణలో భాగంగా మ్యాపింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అధికారులను ఆదేశించారు. సోమవారం తహసీల్దార్‌లు, ఎన్నికల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఓటర్ సర్వీస్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్న డేటా ఆధారంగా మ్యాపింగ్‌ను పూర్తి చేయాలన్నారు. ఫారం 6, 7, 8 ద్వారా అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

మందమర్రి టౌన్: ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే వ్యాధులను దూరం చేయగలమని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మందమర్రిలోని 23వ వార్డులో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. కూలర్లు, పాత టైర్లు, కొబ్బరి బొండాల్లో నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది మలేరియా వంటి వ్యాధులు ప్రబలుతాయని హెచ్చరించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ అనిత మాట్లాడుతూ, ప్రజలకు దోమలే ప్రధాన శత్రువులని, వర్షాకాలం రాకముందే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు ఎక్కువగా తాగాలని కోరారు. అనంతరం డాక్టర్ రొనాల్డ్‌రాస్ చిత్రపటానికి నివాళులర్పించి, పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.



## తెలంగాణ బ్యాండ్
# కళాకారుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**బలగం టీవి, హైదరాబాద్**

బ్యాండ్ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సంఘం గౌరవ అధ్యక్షులు శ్రీశైలం అధ్యక్షతన శనివారం కాప్రా చెరువు దగ్గర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజు నాగరాజు మాట్లాడుతూ.. 50 ఏండ్ల కళాకారులకు పింఛన్ ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా, ఎక్స్‌గ్రేషియా, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం బ్యాండ్ కళాకారుల సమస్యల పరిష్కారానికి, వారి అభివృద్ధి కోసం ఫెడరేషన్ ఏర్పాటుకు రూ.500కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తికి చేశారు. బ్యాండ్ కళాకారుల వెహికల్స్ ఇటీవల కాలంలో రాత్రి 10 కాకముందుకే సౌండ్ పొల్యూషన్ పేరు మీద అనేక పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టి, సీజ్ చేసి కోర్టు చుట్టూ తిప్పడం, బ్యాండ్ కళాకారులను ఇబ్బందులకు గురి చేయడమే అవుతుందన్నారు. దీనికి కారణమైన 227 జీవోను రద్దు చేయాలని, బ్యాండ్ కళాకారుల వెహికల్స్ ను సీజ్ చేయకూడదని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మేడ్చల్ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా శ్రీశైలం, జిల్లా అధ్యక్షులుగా రాచర్ల శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చింతల శేఖర్, ఉపాధ్యక్షులుగా నాగేష్ టింకు, మహముదిన్ కుమార్, కాశిప్ప చంద్రమౌళి, సహాయ కార్యదర్శులుగా డెవిడ్హనుమంత్, చరణ్, సంవత్, సభ్యులుగా సంతోష్, హరీష్, గణేష్, మంజునాథ్, గోపాల్‌లను ఎన్నుకున్నారు.

# మహిళా సాధికారతకు 'ఎంఎంసీ' పెద్దపీట




- 'ఎంఎంసీ' సహకారంతో విజయ డెయిరీ పార్లర్ ఏర్పాటు
- ఎన్ఐటీహెచ్ఎం, ఎస్‌హెచ్‌జీ మహిళలకు శిక్షణ
- ఎంఎంసీ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**బలగం టీవి, హైదరాబాద్**

మహిళల సాధికారత, ఆర్థికాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్టు మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. 99 రోజుల కార్యాచరణ-ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శని వారం కార్పొరేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మహిళా ఆర్థికాభివృద్ధిపై ఎస్‌హెచ్‌జీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్‌లోని ధర్మపురి కాలనీ పార్కు, నాచారం గోకుల్‌నగర్ కాలనీ పార్కుల్లో యూబీడీ, యూసీడీ విభాగాలు సమన్వయంతో ఎస్‌హెచ్‌జీ సభ్యులకు పార్కు నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గడ్డి కత్తిరింపుపై శిక్షణ, మొక్కల ట్రిమ్మింగ్, చెట్లకు అందమైన ఆకృతి ఎలా ఇవ్వాలి, కలుపు నివారణ, హరిత ప్రాంగాణాల నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. అయితే ధర్మపురి కాలనీ పార్క్, గోకుల్‌నగర్ కాలనీ పార్కులను ఉప్పల్ జోన్‌లో మోడల్ పార్కులుగా గుర్తించినట్టు అధికారులు తెలిపారు.

యూబీడీ-యూసీడీ ఆధ్వర్యంలో హుడా కాలనీ సీ-టైప్ పార్క్‌లో పార్క్ నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. అలాగే యూబీడీ సూచనల మేరకు సరూర్‌నగర్ హుడా కాలనీలోని సీ-టైప్ పార్క్‌లో స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా పార్కుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళలకు పార్కుల నిర్వహణ బాధ్యతలు అప్పగించే దిశగా చర్చలు నిర్వహించారు. పార్కుల మెరుగైన నిర్వహణకు కార్యాచరణ రూపకల్పన, మహిళలకు స్థిరమైన జీవనోపాధి అవకాశాల కల్పన, మహిళా సాధికారతకు మరింత ప్రోత్సాహం వంటి అంశాలపై అధి కారులు చర్చించారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ డిప్యూటీ కమిషనర్ భోనగిరి శ్రీనివాస్, యూబీడీ డైరెక్టర్ సునంద, యూసీడీ ప్రాజెక్టు డైరెక్టర్ విక్రాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఎంసీ సహకారంతో కాప్రా పరిధిలోని ఏఎస్‌రావునగర్ జపనీస్ థీమ్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన విజయ డెయిరీ పార్లర్‌ను విజ యడైరీ జనరల్ మేనేజర్ శ్రీనివాస రాజు ప్రార ంభించారు. ఎస్‌హెచ్‌జీ మహిళలకు జీవనో పాధి అవకాశాల కల్పన, స్థిరమైన ఆదాయ వనరుల ద్వారా మహిళా సాధికారతకు ప్రోత్సాహం, పార్క్ నిర్వహణను మహిళలకు అప్పగించేందుకు సిద్ధమవుతున్నట్టు ఎంఎంసీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, విజయ డైరీ డిప్యూటీ జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్, యూసీడీ డీపీఓ సురేష్ కుమార్, తదితర అధికారులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ గచ్చిబౌలిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పాటలిటీ మేనేజ్‌మెంట్ సహకారంతో ఆహార సేవలు, పరిశుభ్రత ప్రమాణాలు, వినియోగదారుల నిర్వహణపై మహిళలకు అవసరమైన నైపుణ్యాలు అందిస్తోంది. స్థిరమైన జీవనోపాధి అవకాశాలను ప్రోత్సహిస్తూ, మహిళా సాధికారతను మరింత బలోపేతం చేసే దిశగా సరస్సుల పరిసరాల్లో ఫుడ్ స్టాళ్లు ఏర్పాటు చేసి నిర్వహించేందుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించిన 5 రోజుల ప్రత్యేక శిక్షణ శనివారంతో పూర్తయ్యింది. ఈ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు యూసీడీ ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేశ్ కుమార్ సర్టిఫికెట్లు అందజేశారు.




# సమ్మర్ కోచింగ్ క్యాంప్ షురూ

**బలగం టీవి, హైదరాబాద్**

నగరంలోని విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో క్రీడల్లో రాణించాలని మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం ఉప్పల్ మున్సిపల్ స్టేడియంలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ - 2026ను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థుల్లో క్రీడాల్లో బలోపేతం చేయడం, యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థులు ఉపయోగించే మైదానాలు, పార్కుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా పూర్తి సహకారం అందిస్తామని కమిషనర్ పేర్కొన్నారు. ఈ నెల 25 నుంచి మే 31వ తేదీ వరకు కార్పొరేషన్ పరిధిలోని వడు జోన్లలో ఈ సమ్మర్ కోచింగ్ క్యాంప్ కొనసాగుతుందని తెలిపారు. మొత్తం 200 కేంద్రాల్లో 42 క్రీడాంశాల్లో శిక్షణ ఇస్తామనీ, ఇంటర్-సెంటర్, ఇంటర్-జోన్ పోటీలు కూడా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోచ్‌లు క్రీడా మైదానాలు, నాణ్యమైన క్రీడా పరికరాలు, మెరుగైన మౌలిక వసతుల అవసరాన్ని ప్రస్తావించగా కమిషనర్ సానుకూలంగా స్పందించి క్రీడలకు సంబంధించిన సమస్యలను సర్కిల్ వారీగా గుర్తించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. తక్షణ అవసరాలకు తాత్కాలికంగా పరికరాల ఏర్పాటు, దీర్ఘకాలికంగా శాశ్వత పరిష్కారాల కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్‌లను సన్మానించగా, జాతీయ స్థాయి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు వివిధ క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధికా గుప్త, డిప్యూటీ కమిషనర్ శైలజ, గేమ్స్ ఇన్‌స్పెక్టర్, వివిధ క్రీడల కోచ్‌లు పాల్గొన్నారు.

# దోమల నివారణ, మలేరియాపై అవగాహన

**బలగం టీవి, హైదరాబాద్**

ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ సూచనలతో జీహెచ్‌ఎంసీ సీఎంఓహెచ్ డాక్టర్ కే. పద్మజ నేతృత్వంలో నగరవ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించారు. దోమల నివారణతోపాటు మలేరియా, ఇతర వ్యాధులపై అవగాహన కల్పించడంతోపాటు తీసుకోవాల్సిన జాగ్ర త్తలు, చర్యలపై నగరవాసులకు అవగాహన కల్పించారు. జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్లు, ఏఎంఓహెచ్‌ల సహకారంతో అన్ని సర్కిళ్లలోని ఎంటమాలజీ సిబ్బంది, ఆరోగ్యశాఖ (యూపీహెచ్‌సీ)లతో కలిసి వ్యాధుల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై నగరవాసులకు అవగాహన కల్పించారు. నగరంలో అన్ని వార్డులు, రహదారులు కాలనీల్లో ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని ర్యాలీలు నిర్వహించారు. దోమల లార్వాలు, వాటి సంతోనోత్పత్తి నివారణ చర్యలపై ఇంటింటికి వెళ్లి ప్రత్యేక్ష ప్రదర్శనల ద్వారా నగం ్వాసులకు అవగాహన కల్పించారు. 'క్రియేటింగ్ లెగసీ-వరల్డ్ మలేరియా డే 2026' అంశాపై చారిత్రాత్మక సర్‌రోనాల్డ్ రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యారాసిటాలజీలో నిర్వహించిన కార్యక్రమంలో మెట్రోపాలిటన్ సర్వైలెన్స్ యూనిట్ బృందంతోపాటు పలువురు పాల్గొన్నారు.

ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలో అపోలో ఆస్పత్రి సహకారంతో నిర్వహిం చిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని జీహెచ్‌ఎంసీ సీఎంఓహెచ్ డాక్టర్ కే. పద్మజ తెలిపారు. మలేరియాతోపాటు ఇతర వాహకజన్య వ్యాధుల లక్షణాలు, వ్యక్తిగత రక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. మలేరియాతో పోరాటం కేవలం ప్రభుత్వానిదే కాదని, ఇది ప్రజల ఉద్యమమని జీహెచ్‌ఎంసీ సీఎంఓహెచ్ డాక్టర్ కే. పద్మజ తెలిపారు. మలేరియాను అంతమొందించేందుకు ప్రతీ ఒక్కరు ముందుకు రావాలని కోరారు. 2030నాటికి మలేరియాను నిర్మూలించేదుకు ప్రతీ ఒక్కరు సంకల్పంతో కృషిచేయాలన్నారు.








# మూసీ తీరంలో దెబ్బతిన్న కృష్ణ పైప్‌లైన్ వాల్వ్

## తాగునీరు వృధా.. ట్రాఫిక్‌కు అంతరాయం

**బలగం టీవి, హైదరాబాద్**

నాగోలు మూసీ పరిసరాల్లో సాగుతున్న వరదనీటి కాలువ (ఎస్‌ఎన్‌డీపీ) నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యంగా చేపట్టిన తవ్వకాల కారణంగా ప్రధాన కృష్ణ మంచినీటి పైప్‌లైన్ వాల్వ్ దెబ్బతింది. దీంతో భారీగా తాగునీరు రోడ్లపైకి చేరి వృథా కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నాగోల్ నుంచి ఉప్పల్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై శుక్రవారం కాంట్రాక్టర్ తవ్వకాలు చేపట్టే సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. పైప్‌లైన్ వాల్వ్ దెబ్బతినడంతో కృష్ణ నీరు ఒక్కసారిగా పైకి పొంగి రహదారిని ముంచెత్తింది. సమాచారం అందుకున్న జలమండలి డీజీఎం సాయినాథ్ ఆధ్వర్యంలో అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతు పనులు ప్రారంభించారు. ప్రధాన పైప్లైన్ కావడంతో నీటి సరఫరాను నిలిపివేసినా, పైపులో మిగిలిన నీరు కొంతసేపు రోడ్లపైకి రావడం కొనసాగింది. దీంతో ఉప్పల్ నుంచి ఎల్‌బీనగర్ వైపు వెళ్లే వాహనదారులు ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొన్నారు.

గత నెల రోజులుగా నాగోలు--ఉప్పల్ ప్రధాన రహదారి వెంబడి జరుగుతున్న ఎస్‌ఎన్‌డీపీ పనులు సరైన పర్యవేక్షణ లేకుండా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపి స్తున్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పనులను వేగవంతం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



# కార్మికుల పక్షపాతి ప్రజా ప్రభుత్వం..

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**బలగం టీవీ, వేములవాడ:**

ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ బడుగు, బలహీన వర్గాల మరియు కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.ఆర్టీసీ కార్మికుల డిమాండ్ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, హామీలను అమలు చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో.. శనివారం వేములవాడ డిపో ఆర్టీసీ కార్మికులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆది శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని అన్నారు . గతంలో 56 రోజుల పాటు సుదీర్ఘ సమ్మె చేసినా, 30 మందికి పైగా కార్మికులు ప్రాణాలు కోల్పోయినా నాటి పాలకులు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం కార్మికులు సమ్మె చేపట్టిన కేవలం మూడు రోజుల్లోనే వారిని చర్చలకు పిలిచి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు మంత్రుల బృందం ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి కృషి చేసిందని అన్నారు . ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు మాట్లాడుతూ, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సుమారు 14 గంటల పాటు సుదీర్ఘ చర్చలు జరిపి తమ సమస్యలను వినడం గొప్ప విషయమని అన్నారు.గత 30 ఏళ్లుగా పేరుకుపోయిన సమస్యలకు ఈ చర్చల ద్వారా ముగింపు లభించిందని, ప్రభుత్వం ఇచ్చిన హామీతో తమపై బాధ్యత మరింత పెరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఆర్టీసీని లాభాల బాటలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్టీసీ జేఏసీ చైర్మన్ జి.పి. సింగ్, వైస్ చైర్మన్ ప్రవీణ్, కోశాధికారి లక్ష్మణ్, రాష్ట్ర నాయకులు కాళిదాసు, సెక్రెటరీ శ్రీకాంత్, వీఆర్వో శ్రీనివాస్, ట్రెజరీ కె.ఎస్. లత, అమన్, సాయి, శ్రీధర్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.



# 15వ ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగంపై విచారణ చేపట్టాలి..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

జిల్లాలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంలో భారీ అక్రమాలు జరిగాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా కార్యదర్శి మద్దుల బుగ్గారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం 15 ఆర్థిక సంఘం నిధుల దుర్వినియోగంపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. అనంతరం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బుగ్గారెడ్డి మాట్లాడుతూ.గ్రామపంచాయతీ పాలకవర్గాల గడువు ముగియడం, ఎన్నికల నిర్వహణలో ఆలస్యం కావడంతో 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన నిధులు ఆలస్యంగా విడుదలయ్యాయని,2025 డిసెంబర్‌లో ఎన్నికలు ముగిసిన తర్వాత కేంద్రం నేరుగా పంచాయతీల ఖాతాల్లో నిధులు జమ చేసిందని అన్నారు.

. గ్రామ పంచాయతీల్లో పనులు చేయకుండానే నకిలీ బిల్లులు సృష్టించి, నిధులను వ్యక్తిగత ఖాతాలకు మళ్లించారని ఆరోపించారు. కంప్యూటర్ ఆపరేటర్లు, కార్యదర్శులు, ఎంపీఓలు (పీఒ) కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని మండిపడ్డారు. ముఖ్యంగా వీర్నపల్లి మండలంలో ?33 లక్షల నిధులు దుర్వినియోగమైనట్లు ఆడిట్ నివేదిక ఉన్నా, ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మార్గదర్శకాలను తుంగలో తొక్కి నిధులు పక్కదారి పట్టించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, లేనిపక్షంలో హైకోర్టును ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు గూడూరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# సహకార సంఘాల రక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం

సింగిల్ విండో మాజీ చైర్మన్ దుర్గారెడ్డి

**బలగం, బోయినిపల్లి**



సహకార రంగ ఉనికిని కాపాడిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీదేనని సింగిల్ విండో మాజీ చైర్మన్ దుర్గారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా దుర్గారెడ్డి మాట్లాడుతూ స్వయం ప్రతిపత్తి పేరుతో అవాస్తవాలు ప్రచారం చేస్తూ ప్రజలను గందరగోళానికి గురిచేయడం ప్రతిపక్షాల విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు . ఉమ్మడి రాష్ట్రంలో సహకార వ్యవస్థ మూతపడే స్థితికి చేరుకున్నప్పుడు, ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయాలే నేడు ఈ వ్యవస్థను సజీవంగా ఉంచాయని అన్నారు.

?రైతు సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సహకార రంగాన్ని బలోపేతం చేసిందని, జిల్లాలో మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ ధాన్యం, మక్కల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించి రైతులకు అండగా నిలిచారని అన్నారు. వారి కృషితోనే సహకార సంఘాలు నేడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచాయని ఆయన స్పష్టం చేశారు.?తెలంగాణ ఏర్పడిన తర్వాత గత పదేళ్ల కాలంలో సహకార సంఘాలకు జరిగిన అన్యాయాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు . సహకార సంఘాల పునరుద్ధరణకు, వ్యవస్థాగత బలోపేతానికి గత ప్రభుత్వం ఎంత మూలధనం ఇచ్చిందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనవసర రాద్ధాంతాలు మానుకొని, రైతుల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని అంగీకరించాలని హితవు పలికారు. కేవలం రాజకీయ ఉనికి కోసమే ప్రతిపక్షాలు సహకార రంగంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు.



# గీత కార్మికుడి కుటుంబానికి 'కానా' ఆర్థిక సాయం..

**బలగం టీవీ, తంగళ్ళపల్లి:**

తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన గీత కార్మికుడు సాయిలి కిషన్ గౌడ్ ఇటీవల తాటి చెట్టుపై నుండి పడి మృతి చెందగా, వారి కుటుంబానికి 'కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా' సంస్థ అండగా నిలిచింది. మోకుదెబ్బ రాష్ట్ర కోఆర్డినేటర్ ములుగురి యాకయ్య గౌడ్ విజ్ఞప్తి మేరకు, సంస్థ ప్రతినిధులు నాతి గణేష్, బాల్నే రామచందర్ గౌడ్ స్పందించి రూ. 30,000 ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు.

ఈ నిధులను శనివారం మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గుల్లపెల్లి వెంకటేష్ గౌడ్ బాధితుని ఇంటికి వెళ్లి, కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మోకుదెబ్బ రాష్ట్ర కోఆర్డినేటర్ ములుగురి యాకయ్య గౌడ్ మాట్లాడుతూ అత్యంత ప్రమాదకరమైన గీత వృత్తి కార్మికులకు ప్రభుత్వం సేఫ్టీ మోకులు అందించాలని, ఎక్స్‌గ్రేషియాను రూ. 10 లక్షలకు పెంచాలని కోరారు. ఆపదలో ఉన్న పేద కుటుంబానికి చేయూతనిచ్చిన 'కానా' సంస్థకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుబ్బాక రజిత రమేష్, శ్రీలత గౌడ్, వీరస్వామి గౌడ్, రాములు గౌడ్ మరియు స్థానిక గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# టీబీ, ఎన్‌సీడీ పరీక్షలు ప్రణాళిక ప్రకారం చేయాలి..

- చైల్డ్ సేఫ్టీ వీక్ ను పకడ్బందీగా నిర్వహించాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**



ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ లక్ష్యం మేరకు పూర్తి చేయాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. హెచ్ పీ వీ వ్యాక్సినేషన్, టీబీ నిర్ధారణ, ఎన్ సీ డీ పరీక్షలు, అంగన్వాడి, పీ హెచ్ సీ భవనాలు, టాయిలెట్ల నిర్మాణాలు చైల్డ్ సేఫ్టీ వీక్, ఎంటీపీ ఆక్ట్ తదితర అంశాలపై వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖ, జిల్లా సంక్షేమ శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ లక్ష్యం మేరకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సిరిసిల్ల, ఏరియా ఆసుపత్రి వేములవాడ, ఇతర అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో పూర్తి చేయాలని, అంగన్వాడీల సహాయంతో బాలికలకు వ్యాక్సిన్ వేయాలని ఆదేశించారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా 100 రోజుల కార్యాచరణ కింద జిల్లాలోని 42 గ్రామాల్లో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా ఇప్పటి వరకు 24 గ్రామాల్లో టీబీ నిర్ధారణ పరీక్షలు పూర్తి చేశారని, మిగతా గ్రామాల్లో ప్రణాళిక ప్రకారం పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. టీబీ కేసులు నమోదయ్యే గ్రామాల్లో పారిశుధ్య పనులు ప్రత్యేకంగా చేయించాలని, టీబీ బాధితులపై ప్రత్యేక శ్రద్ధ వహించి మందులు ఇవ్వాలని పోషకాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలని ఆదేశించారు.

**భవన నిర్మాణ పనులు వేగం పెంచాలి**

పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్ అంగన్వాడీ భవనాలు అంగన్వాడీల్లో టాయిలెట్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం పనుల్లో వేగం పెంచి జూన్ లోగా పూర్తి చేయాలని సూచించారు. డీసీ హెచ్ ఎస్ ఆధ్వర్యంలో జిల్లాలోని వేములవాడ ఏరియా ఆసుపత్రి, ఎల్లారెడ్డి పేట, గంభీరావుపేట సీ హెచ్ సీ లో ఓపీ నమోదు, ఇన్ పేషెంట్ ఇతర అంశాలపై ఆరా తీసి వైద్యులకు పలు సూచనలు చేశారు.

ఎంటీపీ యాక్ట్ పై వైద్యులు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు చైల్డ్ సేఫ్టీ వీక్ ఈ నెల 27వ తేదీ నుంచి నిర్వహించాలని, షెడ్యూల్ కు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ, సంక్షేమ శాఖ పథకాలు, సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు. మిషన్ వాత్సల్య పై అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అవగాహన కల్పించి అర్హులైన వారి వివరాలు సేకరించి జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలకు పంపిన ఆర్ఓ ప్లాంట్లు బిగించి వినియోగంలోకి తీసుకురావాలని, ప్లేయింగ్ మెటీరియల్ పిల్లలు ఆడుకునేలా చూడాలని జిల్లా సూచించారు.

సమావేశంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ గిరీష్ బాబు, జిల్లా వైద్యాధికారి రజిత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, డీసీ హెచ్ ఎస్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి



- కలెక్టర్ గరిమ అగ్రవాల్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల :**

రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూర్ లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం పరిశీలించారు. ముందుగా ధాన్యం కుప్పలు, వసతులు పరిశీలించి.. పలు సూచనలు చేశారు.టార్పాలిన్లు, గన్ని సంచులు, నీటి వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉన్నాయా అని ఆరా తీసి.. పరిశీలించారు. ఇప్పటిదాకా ఎంత ధాన్యం వచ్చింది? సన్న రకం వడ్లు వచ్చాయా? అని అడిగి తెలుసుకున్నారు. రైస్ మిల్లుల కేటాయింపు.. ఆన్లైన్లో వివరాల నమోదు పై ఆరా తీశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకు వచ్చే రైతులు ప్యాడీ క్లీనర్లు వినియోగించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కేటాయించిన మిల్లులకు ధాన్యాన్ని పంపించాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి సమస్యలు రాకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. రైతులు సన్నరకం వడ్లు సాగు చేయాలని సూచించారు. పరిశీలనలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ మహేష్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహం అడ్డుకున్న అధికారులు

- సిడబ్ల్యుసి ఎదుట హాజరు పరిచేందుకు బాలిక తరలింపు

**బలగం టీవీ, ఎల్లారెడ్డిపేట :**



ఎల్లారెడ్డిపేట మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామంలో జరుగుతున్న బాల్యవివాహాన్ని శనివారం అధికారులు అడ్డుకున్నారు. గ్రామంలో బాల్య వివాహం జరుగుతోందని రెండు రోజుల క్రితం 1098కు సమాచారం అందడంతో తహసీల్దార్ సుజాత ,ఐ.సి.డి.ఎస్. సిరిసిల్ల సీడీపీఓ ఉమారాణి, సూపర్ వైజర్ వనిత ,డీ.సి.పీ.ఓ కవిత చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ స్రవంతి, పోలీసు సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు. బాలిక తల్లిదండ్రులను వివరాలు అడిగినా వారు సహకరించకపోగా తప్పుదోవ పట్టించే సమాచారం ఇచ్చారు.

దీంతో అధికారులు బాలిక చదివిన పాఠశాల నుంచి రికార్డులు సేకరించగా, 24-08-2009న జన్మించినట్లు ధృవీకరించారు. బాలిక వయస్సు చట్టపరంగా వివాహానికి తక్కువగా ఉండటంతో తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి వివాహాన్ని నిలిపివేశారు. ఈ సమయంలో బాలిక బంధువులు అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. అంగన్వాడి టీచర్ సమాచారం ఇచ్చిందని ఆరోపిస్తూ ఆమెపై దౌర్జన్యం చేయడానికి ప్రయత్నించిన ఘటన కూడా జరిగింది.

అనంతరం బాలికను బాలల సంరక్షణ కమిటీ ఎదుట హాజరు పరిచేందుకు సిరిసిల్లకు తరలించారు. ఈ సందర్భంగా అధికారులు గ్రామస్తులకు బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని స్పష్టం చేస్తూ, అలాంటి వివాహాల వల్ల బాలికల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలను నిరోధించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర..



-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట:**

రైతులు తాము కష్టపడి పండించిన పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సూచించారు.

ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి, గొల్లపల్లిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.

**రైస్ మిల్లుల్లో తనిఖీ**

ఎల్లారెడ్డిపేట మండలంలోని శ్రీ లలిత పరమేశ్వరీ, రుద్ర శివ ఇండస్ట్రీస్, శ్రీ రాజరాజేశ్వర ఇండస్ట్రీస్, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ మిల్లును అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. మిల్లులకు ధాన్యం లోడ్ తో వచ్చిన వాహనాలను ఆలస్యం చేయకుండా దింపుకొని వాహనాలు తిరిగి కొనుగోలు కేంద్రాలను వెళ్లేలా సహకరించాలని సూచించారు.

## మే డే వేడుకలకు
# నామినేషన్ల ఆహ్వానం

- సహాయ కార్మిక అధికారి

**నజీర్ అహ్మద్**

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాష్ట్ర ప్రభుత్వ కార్మిక ఉపాధి శిక్షణ మరియు ఫ్యాక్టరీల శాఖ సెక్రటరీ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో మే 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు సహాయ కార్మిక అధికారి నజీర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సహాయ కార్మిక అధికారి నజీర్ అహ్మద్ మాట్లాడుతూ

ఈ ఉత్సవాల్లో భాగంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ ఉద్యోగులకు మరియు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్న ఫ్యాక్టరీ యాజమాన్యాలకు స్పెషల్ కేటగిరీ కింద అవార్డులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

అర్హులైన వారు తమ నామినేషన్లను ఈ నెల 18 నుండి 27వ తేదీలోపు సమర్పించాలని కోరారు. దరఖాస్తు ఫారాల కోసం సిరిసిల్లలోని సహాయ కార్మిక అధికారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చని, పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ రెండో అంతస్తులోని రూమ్ నెంబర్ నా-27లో అందజేయాలని సూచించారు. అందిన నామినేషన్లను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీ పరిశీలించి విజేతలను ఎంపిక చేస్తుందని, వీరికి మే డే రోజున అవార్డులు ప్రధానం చేస్తామని అన్నారు.

# కాంగ్రెస్ ది మాయ మాటల గారడి ప్రభుత్వం..

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**బలగం టీవీ, గంగాధర :**



కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదని, కేవలం మాయ మాటలతో ప్రజలను వంచించే గారడి ప్రభుత్వమని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు.చొప్పదండి అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఈ ప్రభుత్వం కేవలం మాయ మాటలతో కాలం వెళ్లదీస్తోందని, అధికారంలోకి రావడం కోసం ప్రజలకు అడ్డగోలు వాగ్దానాలు చేసిందని అన్నారు . ముఖ్యంగా వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు ప్రజలను మోసం చేస్తోందని, అసలు హామీలను నెరవేర్చాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు.

?రైతు భరోసా విషయంలో కాంగ్రెస్ వైఖరిని ఎండగడుతూ, ప్రతి ఏటా ఎకరానికి 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పుడు 12 వేలకు తగ్గించడమే కాకుండా, ఇప్పటికే మూడు విడతలు ఎగ్గొట్టారని ఆరోపించారు. ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా పంట కోతలు మొదలై ఐకేపీ సెంటర్లకు ధాన్యం వస్తున్నా, కొనుగోలు ప్రక్రియపై స్పష్టత లేదని అన్నారు. రైతులకు అందాల్సిన సాయాన్ని వాయిదాల పద్ధతిలో ఇస్తూ వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఆర్ టి సి కార్మికుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని,ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మరణం ఆత్మహత్య కాదని, అది ముమ్మాటికీ ప్రభుత్వమే చేసిన హత్య అని అన్నారు . కార్మికులు ఆత్మ బలిదానాలు చేసుకునే వరకు ప్రభుత్వానికి చలనం రాకపోవడం దారుణమని పేర్కొన్నారు. ఇదే తరుణంలో, హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్రను బిజెపి శ్రేణులు సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రైతు భరోసా ఏమైంది...బోనస్ ఎటు పోయింది



- వంచనతోనే వడ్ల సేకరణలో జాప్యం..
- బోనస్ ఎగ్గొట్టడమే సర్కార్ వ్యూహం..
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- బద్దనపల్లిలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడిన కేటీఆర్

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల**

వడ్ల కొనుగోలులో జరుగుతున్న జాప్యం వెనుక ప్రభుత్వ కుట్ర దాగి ఉందని, మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాల్సి వస్తుందనే దురుద్దేశంతోనే ప్రభుత్వం కావాలనే కాలయాపన చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. శనివారం తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లిలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సందర్శించి, రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ

ఎన్నికల వేళ ఆకాశమే హద్దుగా హామీలిచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక రైతును నట్టేట ముంచిందని అన్నారు.అకాల వర్షాల భయంతో అల్లాడుతున్న రైతు తన పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ల కింద ఆకలి దప్పులతో పోరాడుతున్నా, సర్కార్‌కు కనీసం చీమకుట్టినట్లు కూడా లేకపోవడం శోచనీయమన్నారు. స్వయంగా రాహుల్ గాంధీ కౌలు రైతులకు బోనస్ ఇస్తామని ఉత్తరాలు రాశారని, ఆ మాటలు ఇప్పుడు గాలిలో కలిసిపోయాయా అని అన్నారు . తెలంగాణ పదేళ్ల ప్రస్థానంలో రైతు ఎన్నడూ ఇలాంటి అగచాట్లు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

?కొనుగోలు కేంద్రాల వద్ద ప్రభుత్వ యంత్రాంగం వైఫల్యం కనిపిస్తుందని, స్థానిక ఎమ్మెల్యేగా తాను కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తానని ముందస్తు సమాచారం ఇచ్చినా, కనీసం ఒక్క అధికారి కూడా బాధ్యతగా ఉండకపోవడం పరాకాష్ట అని,ఇది అధికారుల నిర్లక్ష్యం కంటే ప్రభుత్వ బాధ్యతారాహిత్యమేనని ఎద్దేవా చేశారు. వెంటనే కేంద్రాల్లో కాంటాలు ఏర్పాటు చేయాలని, మిల్లుల కేటాయింపు ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో సాగునీరు అందక, కరెంటు రాక రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోవడం ప్రభుత్వ అసమర్థతకు నిలువుటద్దమని అన్నారు .

?రైతు భరోసా ఎటుపోయింది? క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ హామీ ఏమైంది? అని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. రైతు కళ్లల్లో నీళ్లు వస్తుంటే ముఖ్యమంత్రి ఆ నీల్ల ను చూడలేకపోతున్నారా అని మండిపడ్డారు. రైతు లు అధైర్యపడకండి, బీఆర్ఎస్ మీ వెంటే ఉందని అంటూ భరోస ఇచ్చారు. ఎండిపోయిన ప్రతి ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం ఇచ్చే వరకు ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వబోమని హెచ్చరించారు. అసెంబ్లీ వేదికగానూ, ప్రజా క్షేత్రంలోనూ రైతుల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు .



## రహీంఖాన్‌పేట రైస్ మిల్‌లో భారీ అగ్నిప్రమాదం..

- షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగినట్లు అనుమానం..
- శ్రీ వరలక్ష్మి రైస్ మిల్‌లో భారీ ఆస్తి నష్టం!

**బలగం టీవీ, ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిలా కేంద్రంలోని ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలో గల శ్రీ వరలక్ష్మి రైస్ మిల్‌లో ప్రమాదవశాత్తూ భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మిల్లులో ఒక్కసారిగా అగ్నికీలలు ఎగిసిపడటంతో అక్కడ నిల్వ ఉంచిన వడ్ల బారదాన్ గోనె సంచులు పూర్తిగా కాలి బూడిదైపోయింది. ప్రమాదం జరిగిన సమయంలో మంటలు వేగంగా వ్యాపించడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ కమ్మేసింది. విషయం గమనించిన స్థానికులు హుటాహుటిన అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు శ్రమించారు. ఈ ప్రమాదం కారణంగా భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉన్నప్పటికీ, ప్రాథమికంగా షార్ట్ సర్క్యూట్ వల్లే మంటలు చెలరేగి ఉండవచ్చని బాధితులు మరియు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్నారు.

## పెద్దమ్మతల్లి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

**బలగం టీవీ, చందుర్తి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కట్ట లింగంపేట గ్రామంలో ముదిరాజ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.





## బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన కేటీఆర్..

**బలగం టీవీ, రాజన్న సిరిసిల్ల:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అధ్యక్షునిగా ఘన విజయం సాధించిన బిఆర్ఎస్ నాయకులు ఆవునూరి రమాకాంత్ రావును సిరిసిల్ల ఎమ్మెల్యే , బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘనంగా సన్మానించారు.

అనంతరం బార్ అసోసియేషన్ ఎదుర్కొంటున్న పలు అంశాలపై కేటీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. న్యాయవాదుల సంక్షేమం, అసోసియేషన్ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యల గురించి ఆరా తీశారు. న్యాయవాదులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఈ సందర్భంగా కే టి ఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చిలుక వెంకటయ్య, ఉపాధ్యక్షులు వి. గోవర్ధన్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ గుడ్ల కిషన్, ట్రెజరర్ ఎస్. దేవరాజు పాల్గొన్నారు.

## కేజ్రీవాల విధానాలు నచ్చకే పార్టీని వీడాం

**ఎంపి రాఘవ్ చద్దా మరోమారు వెల్లడి**

**బలగం టీవి, న్యూఢిల్లీ**



భాజపాలో చేరిన ఎంపీ రాఘవ్ చడా౬ఢ ఆమ్ ఆద్మీపార్టీని వీడటంపై మరోసారి స్పందించారు. తనతోపాటు మరో ఆరుగురు ఎంపీలు భయంతో పార్టీని వీడలేదని, కేజీవ్రాల్ విధానాల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందన్నారు. తాజా పరిణామాలపై మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రస్తుతం ఆ పార్టీ సరైన మార్గంలో వెళ్లడం లేదని ఆరోపించారు. అహర్నిశలు కష్టపడిన కార్యకర్తలు, నేతలు పార్టీని వీడారు. మరికొందరు విడిచిపెట్టే పక్రియలో ఉన్నారు. అందులో ఉండటానికీ ఎవరూ ఇష్టపడటం లేదు. భయం వల్ల పార్టీని వీడలేదు. నిరాశ, నిస్పృహ, అసహ్యం వల్లే బయటకు వచ్చాం. శీష్ మహల్ కారణంగా ఆమ్‌ఆద్మీ ప్రతిష్ఠ దెబ్బతింది. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి ప్రధాన కారణం అదే. ఎన్నికలు జరిగి ఏడాది లోపే శీష్ మహల్ పార్ట్ 2 వచ్చేసింది' అని రాఘవ్ చడా౬ఢ విమర్శించారు. అవినీతిపరులు, రాజీపడిన వారి చేతుల్లోకి ఆ పార్టీ వెళ్లిపోయిందని ఇటీవల బయటకు వచ్చిన ఎంపీలందరూ భావిస్తున్నట్లు చెప్పారు. దేశం కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఆ పార్టీ పనిచేస్తోందని రాఘవ్ అంతకుముందు ఆరోపించారు. తాను వారి నేరాల్లో భాగం కావాలని అనుకోవడం లేదని, సరైన పార్టీలో ఉన్న భావన తనలో లేదన్నారు.

## అవినీతిలో కూరుకు పోయిన కేజ్రీవాల్

**అందుకే పార్టీని వీడాల్సి వచ్చింది**

**ఎంపీ స్వాతి మాలీవాల్ తీవ్ర విమర్శలు**

**బలగం టీవి, న్యూఢిల్లీ**



దిల్లీ మాజీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ పై ఎంపీ స్వాతి మాలీవాల్ తీవ్ర విమర్శలు గుప్పించారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించినప్పుడు నిజాయితీగా ఉన్న కేజ్రీవాల్ అధికారంలోకి వచ్చాక అవినీతిలో కూరుకుపో యారని ఆరోపించారు. 2011లో దిల్లీలో తాము అవినీతి వ్యతిరేక ఉద్యమం చేపట్టిన సమయంలో.. ఆయన చిరిగిన దుస్తులు వేసుకునేవారని..రెండు రూపాయల పెన్ను వాడుతూ.. పూర్తిగా పాడుబడిన కారులో తిరిగేవారని గుర్తుచేశారు. దేశంలోని వ్యవస్థల్లో మార్పు తెస్తారనే నమ్మకంతో తామంతా కేజీవ్రాల్ వెనుక నడిచామన్నారు. అయితే సీఎంగా అధికారంలోకి వచ్చిన తర్వాత.. రూ.100 కోట్లతో విలాసవంతమైన ఇల్లు కట్టుకున్నారని దుయ్య బట్టారు. పార్టీని వీడినందుకు అందరూ తమను ద్రోహులుగా భావిస్తున్నా రని..కానీ అసలైన ప్రజా ద్రోహి కేజీవ్రాలేనని ఆమె మండిపడ్డారు. 2006 నుంచి తాను అరవింద్ కేజీవ్రాల్‌తో కలిసి పని చేశానని.. ప్రతి ఉద్యమంలోనూ ఆయనకు మద్దతిచ్చానని తెలిపారు. అయినప్పటికీ కేజీవ్రాల్ నివాసంలోనే ఆయన వ్యక్తిగత సహాయకుడు బిభవ్ కుమార్‌తో తనను తీవ్రంగా కొట్టించారన్నారు. దిల్లీలో ఆప్ ఓటమి తర్వాత వారి అవినీతి పంజాబ్‌కు పాకిందన్నారు. తాను ఎవరి బలవంతం మీదనో భాజపాలో చేరలేదని.. ప్రధాని మోదీ నాయకత్వంపై ఉన్న నమ్మకంతోనే చేరానని స్పష్టం చేశారు.



## తెలంగాణ స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీగా మారుపాక హరీష్ నియామకం.. గ్రామస్తుల ఘన సత్కారం

**బలగం టీవీ,ఎల్లారెడ్డిపేట:**

ఆర్కే "ప్రొటెక్షన్ ఆఫ్ లీగల్ అండ్ హ్యూమన్ రైట్స్" అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీగా ?రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన మారుపాక హరీష్‌కు నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం గ్రామ పాలకవర్గం మరియు అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు హరీష్‌ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

భారత ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ గుర్తింపు పొందిన ఆర్కే అసోసియేషన్, నీతి ఆయోగ్ అప్రూవల్ మరియు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (క్ష్మీూఉ) సర్టిఫికేషన్ కలిగిన ప్రతిష్టాత్మక జాతీయ సంస్థ. పోలీస్, సీబీఐ, విజిలెన్స్ వంటి ప్రభుత్వ వ్యవస్థలతో సమన్వయం చేసుకుంటూ క్రైమ్ మరియు అవినీతి రహిత సమాజం కోసం ఈ సంస్థ నిరంతరం కృషి చేస్తోంది. అటువంటి సంస్థలో రాష్ట్ర స్థాయి కీలక బాధ్యతలు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాచర్ల బొప్పాపూర్ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కొండాపురం వెంకటరెడ్డి, పంచాయతీ సెక్రటరీ సంతోష్, వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు ల్యాగల సతీష్, ప్రసాద్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్, సీనియర్ నాయకులు అందే సామ్యేల్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మారుపాక నారాయణ, రాజు, అజయ్, మస్కూరి శేఖర్, తెడ్డు నరేష్, మిడిదొడ్డి అనిల్, అందే సురేష్, దేవచంద్రం, ఈశ్వర్, బాబు తదితరులు మరియు పాల్గొన్నారు.

## ఏపీలో ల్యాండ్ పూలింగ్ రైతులకు శుభవార్త

**మే1నుంచి రైతులకు కౌలు నిధులు జమ**

**మంత్రి నారాయణ వెల్లడి**

**బలగం టీవి, అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇస్తున్న రైతులకు ఏపీ మంత్రి నారాయణ శుభవార్త తెలిపారు. ప్రస్తుతం ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇస్తున్న రైతులకు మే 1వ తేదీ నుంచి కౌలు నిధులు జమ చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. అమరావతిలో ల్యాండ్ పూలింగ్‌ను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అమరావతిలో ల్యాండ్ పూలింగ్ కొనసాగుతున్న తీరుపై అధికారులతో మంత్రి నారాయణ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావే శానికి ఎమ్మెల్యేలు శ్రవణ్ కుమార్, భాష్యం ప్రవీణ్, సీఆర్డీఏ కమిషనర్ విజయరామరాజు, అడిషనల్ కమిషనర్లు భార్గవ తేజ, కార్తీక్, డిప్యూటీ కలెక్టర్లు, ఎమ్మార్వోలు హాజరయ్యారు. ఇంటర్ నేషనల్ స్పోర్ట్స్ సిటీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, రైల్వేలైన్, రైల్వేస్టేషన్ కోసం 7 గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ఎంజాయ్‌మెంట్ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అలాగే, లెగసీ వేస్ట్, ఫ్రెష్ వేస్ట్ నిర్వహణ ఏజెన్సీ లతో పలు కీలక అంశాలపై మంత్రి నారాయణ చర్చించారు. లెగసీ వ్యర్థాలను త్వరితగతిన పూర్తిగా తొలగించాలని ఆదేశించారు. ఫ్రెష్‌వేస్ ఎలాంట్‌ల ఏర్పాటు త్వరగా పూర్తి చేసి వ్యర్థాల నిర్వహణ ప్రారంభించాలని సూచించారు. ఎక్ష్మి-లాంట్‌ల ఏర్పాటుకు స్థలం ఇబ్బందిగా ఉన్న చోట కలెక్టర్లతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి నారాయణ ఆదేశించారు.

## అబద్ధాల ప్రచారంలో సజ్జల దిట్ట

**అచ్చన్నాయుడు**

**బలగం టీవి, అమరావతి**

అబద్ధాలు ప్రచారం చేయడంలో వైసిపీ నేత సజ్జలకు ఉన్న ప్రావీణ్యం దేశంలో ఎవరికీ లేదని వైసిపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై ఏపీ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా అచ్చెన్నాయుడు ట్వీట్ పెట్టారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో అప్పుల భారంతో రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని ధ్వజమెత్తారు. నేడు కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగలా మారుస్తోందని వ్యాఖ్యానించారు. తమ గణాంకాలు ప్రస్తావించామని.. దమ్ముంటే సమాధానం చెప్పాలని సజ్జలకు సవాల్ చేశారు. వైసీపీ వైఫల్యం వల్ల 2023-24లో 143 లక్షల మెట్రిక్ టన్నులకు ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోయిందని అచ్చెన్నాయుడు తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 237 లక్షల టన్నులకు పెంచి 51శాతం వృద్ధిని నమోదు చేసిందని ప్రస్తావించారు. ధరల స్థిరీకరణ నిధి కింద కేటాయింపులు పెంచి, సుమారు రూ.588 కోట్లతో పొగాకు, మామిడి, ఉల్లి, కోకో రైతులకు నేరుగా లబ్ధి చేకూర్చామని వివరించారు. ఉల్లి రైతులకు గతంలో ఉన్న రూ.25 వేల నష్టపరిహారాన్ని హెక్టారుకు రూ.50 వేలకు పెంచి ఆదుకున్న ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మొక్కజొన్న సమస్యపై కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో నిరంతరం చర్చిస్తూ రైతులకు అనుకూల నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. మైక్రో ఇరిగేషన్‌లో ఏపీని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టామని చెప్పారు. వైసీపీ హయాంలో నిర్లక్ష్యంగా వదిలేసిన రూ.881 కోట్ల డ్రిప్, స్ప్రింక్లర్ బకాయిలను కూడా తామే చెల్లించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ మేరకు రాయలసీమను గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని వ్యాఖ్యానించారు.

## ఆప్ సరైన రీతిలో నడవకనే ఈ దుస్థితి

**ఎంపిలు పార్టీ వీడడంపై అన్నాహజారే స్పందన**

**బలగం టీవి, న్యూఢిల్లీ**

ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాఘవ్ చద్దాతో పాటు మరో ఆరు మంది రాజ్యసభ ఎంపీలు ఆ పార్టీని వీడిన విషయం తెలిసిందే. ఆప్‌కు గుడ్‌బై చెప్పిన ఆ ఎంపీలు బీజేపీలో చేరారు. అయితే ఈ నేపథ్యంలో సామాజిక కార్యకర్త హన్నా హజారా మాట్లాడారు. ఒకవేళ ఆమ్ ఆద్మీ పార్టీ సరైన మార్గంలో పయనిస్తే, బహుశా రాఘవ్ చద్దాతో పాటు ఇతర ఎంపీలు కూడా పార్టీని వీడేవారు కాదు అని అన్నాహజారే అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికీ హక్కు ఉంటుందని, బహుశా ఆ ఎంపీలు ఏదైనా సమస్యను ఎదుర్కొని ఉంటారని, అందుకే వాళ్లు పార్టీ వీడినట్లు తెలుస్తోందన్నారు. మహారాష్ట్రలోని అహల్యానగర్ జిల్లాలో రిపోర్టర్లతో అన్నాహజారే మాట్లారు. అన్నాహజారేతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ ముఖ్యనేత కేజీవ్రాల్ అవినీతి ఉద్యమం సాగించిన విషయం తెలిసిందే. ఆప్ రాజ్యసభ ఎంపీలు రాఘవ్ చద్దా, సందీప్ పఠాక్.. ఢిల్లీలో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించి.. ఆ పార్టీని వీడుతున్నట్లు వెల్లడించారు. ఆప్ రాజ్యసభ సభ్యుల్లో మూడో వంతు పార్టీని వీడుతున్నట్లు చద్దా తెలిపారు. ఆమ్ ఆద్మీ పార్టీలో నాయకత్వ లోపం తలెత్తిందని, ఒకవేళ ఆ పార్టీ కనుక సరైన మార్గంలో పయనిస్తే, బహుశా వాళ్లు పార్టీని వదిలి వెళ్లేవారు కాదని అన్నాహజారే అన్నారు.



## బాల వికాస్ వాటర్ ప్లాంట్ అధ్యక్షుడిగా తిమ్మాపురం సత్యనారాయణ

**బలగం టీవీ, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో బాల వికాస్ సంస్థ వాటర్ ప్లాంట్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షులుగా తిమ్మాపురం సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా చెంచు నాగరాజు, కార్యదర్శిగా కూస మహేందర్, ఉప కార్యదర్శిగా అనుముల హరికృష్ణ, కోశాధికారిగా తిమ్మాపురం లక్ష్మణ్ , డైరెక్టర్లుగా గూడ అంజిరెడ్డి, గూడ శ్రీనివాస్, కొనుకటి తిరుపతి, దురిశెట్టి వంశీ, పెంతల మహేందర్, మరియు కత్తెరపాక మల్లయ్యల ను ఎన్నుకున్నారు..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేసి గ్రామంలో నాణ్యమైన తాగునీటిని అందించాలని కోరారు. సభ్యత్వాలను పెంచుతూ సంస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

గత ఏడేళ్ల క్రితం అప్పటి సర్పంచ్ కూస రవీందర్ ప్రత్యేక కృషితో గ్రామంలో ఈ బాల వికాస్ వాటర్ ప్లాంట్ ఏర్పాటైంది. అప్పటి నుండి ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రజలకు శుద్ధి చేసిన నీటిని అందిస్తూ ఆదర్శంగా నిలిచినదని అన్నారు. మాజీ సర్పంచ్ కూస రవీందర్ ను నూతన కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు ప్రత్యేకంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ మధుసూదన్, సూపర్వైజర్ దేవయ్యతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# యూజ్ అండ్ కిల్ ..జగన్ విధానం

**జగన్ కనుసన్నల్లోనే దస్తగిరి హత్య**

**ఎక్కడికైనా దండయాత్ర చేసే జగన్..**

**దస్తగరి కుటుంబాన్ని ఎందుకు పరామర్శించలే**

**ఏపీ రవాణశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**బలగం టీవి, అమరావతి**

'యూజ్ అండ్ కిల్'.. ఇదే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ పొలిటికల్ పిక్చర్ అని ఏపీ రవాణశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. అధికారం కోల్పోయి రెండేళ్లు గడుస్తున్నా జగన్ పార్టీ పద్ధతి మార్చుకోలేదని విమర్శించారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా 'దండయాత్ర' చేసే జగన్.. తన సొంత జిల్లాలో తన ముఖ్య అనుచరుడు హత్యకు గురైతే కనీసం పరామర్శించేందుకు ఎందుకు వెళ్లలేదని మంత్రి రాంప్రసాద్ రెడ్డి నిలదీశారు. ఇది ఆయన రెండు నాల్కల ధోరణికి నిదర్శనమన్నారు. తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు కమాండ్ కంట్రోల్ నడుపుతూ రాష్ట్రంలో అరాచకాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కడపలో ఇటీవల జరిగిన పెద్ద దస్తగిరి హత్య వెనుక జగన్ ఉన్నారని, ఆయన కనుసన్నల్లోనే ఈ ఘాతుకం జరిగిందని మంత్రి మండిపల్లి సంచలన ఆరోపణలు చేశారు. జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డికి అత్యంత ముఖ్య అనుచరుడైన దస్తగిరిని భూ లావాదేవీల గొడవల్లో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఠాలే హతమార్చాయని ఆరోపించారు. హత్య తర్వాత దస్తగిరి ఇంట్లో పోలీసులు జరిపిన తనిఖీల్లో వందల కోట్ల విలువైన ఆస్తుల డాక్యుమెంట్లు లభించాయని, వాటిలో రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన భార్య, కుమారుడి పేర్లు ఉండటమే వైఎస్ఆర్ కాంగ్రెస్ ముఠాల భూదాహానికి నిదర్శనమని మండిపడ్డారు. గతంలో బాబాయి వివేకానంద రెడ్డిని దారుణంగా హత్య చేసి, ఆ నిందను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబుపై నెట్టి 'నారాసుర రక్త చరిత్ర' అంటూ విష ప్రచారం చేసినట్టే.. ఇప్పుడు దస్తగిరి హత్యను కూడా కూటమి ప్రభుత్వంపైకి నెట్టేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. డ్రైవర్‌ను హత్య చేసి మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు వంటి నేరస్థులను ప్రోత్సహించడం జగన్ నైజమని మండిపల్లి విమర్శించారు. వైసీపీకి నిజంగా చిత్తశుద్ధి, నైతికత ఉంటే తక్షణమే అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ నేతలు అక్రమంగా సంపాదించి భూ కబ్జాలు చేసి కట్టుకున్న ప్యాలెస్‌లు, వారి దౌర్జన్యాలపై తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తు ందని మంత్రి స్పష్టంచేశారు. భూములు, ఆస్తులు కోల్పోయిన బాధితులందరికీ న్యాయం చేసి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.రాయలసీమలో నేర సామ్రాజ్యాలు స్థాపించడం జగన్‌కే చెల్లిందని, అందుకే అక్కడి ప్రజలు వైసీపీని భూస్థాపితం చేశారని మంత్రి అన్నారు. వైసీపీ అరాచక రాజకీయాలను, కుట్రలను రాష్ట్ర ప్రజలు ఇకపై నమ్మే పరిస్థితి లేదని చెప్పారు.



# లుంగి ఎంగిడి తలకు తీవ్ర గాయం..

బలగం టీవీ, హైదరాబాద్

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా పంజాబ్ కింగ్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్(ఐజ) పేసర్ లుంగి ఎంగిడి తీవ్రంగా గాయపడ్డాడు. క్యాచ్ అందుకునే క్రమంలో వెనక్కి పడిపోయిన లుంగి ఎంగిడి తలకు తీవ్ర గాయమైంది. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో అతన్ని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. లుంగి ఎంగిడి మెడ భాగంలో తీవ్ర గాయమైనట్లు తెలుస్తోంది. ఫిజియో మాటలకు ఎంగిడి స్పందించినా.. లేవలేకపోయాడు.పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ సందర్భంగా అక్షర్ పటేల్ వేసిన మూడో ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ మూడో బంతిని ప్రియాన్ష్ ఆర్య భారీ షాట్ ఆడగా.. మిస్ టైమ్ అయిన బంతి మిడాఫ్ దిశగా గాల్లోకి లేచింది. అక్కడే ఫీల్డింగ్ చేసిన లుంగి ఎంగిడి వెనక్కి పరుగెత్తుతూ క్యాచ్ అందుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో బంతిని అంచనా వేయడంలో విఫలమై వెనక్కి పడిపోయాడు. దాంతో అతని తల నేలకు బలంగా తాకింది. ఈ గాయం ధాటికి అలానే పడిపోయిన ఎంగిడి నొప్పితో విలవిలలాడాడు. ఫిజియో వచ్చి గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో అంబులెన్స్‌ను మైదానంలోకి రప్పించి ఆసుపత్రికి తరలించాడు. ఈ అనూహ్య ఘటన అందర్నీ భయభ్రాంతులకు గురి చేసింది. ఆటకు కూడా అంతరాయం కలిగింది. ఎంగిడి స్థానంలో కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా దుష్మంత చమీరా బరిలోకి దిగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లకు 264 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్(67 బంతుల్లో 16 ఫోర్లు, 9 సిక్స్‌లతో 152 నాటౌట్) అజేయ శతకంతో రాణించగా.. నితీష్ రాణా(44 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 91) తృటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. పంజాబ్ బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, జేవియర్ బార్ట్‌లెట్ ఒక వికెట్ పడగొట్టాడు.

**ఎంగిడి ఆరోగ్యం నిలకడగా ఉంది : ఐపీఎల్ నిర్వాహకులు**

ఎంగిడి ఆరోగ్య పరిస్థితిపై ఐపీఎల్ నిర్వాహకులు అధికారిక ప్రకటన విడుదల చేశారు. "ఎంగిడికి నిర్వహించిన పరీక్షల్లో ప్రమాదమేమీ లేదని తేలింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. వైద్యుల పర్యవేక్షణ అనంతరం కొద్ది సేపట్లోనే డిశ్చార్జ్ చేస్తాం" అని స్పష్టం చేశారు. ఈ అప్‌డేట్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.



# 36 బంతుల్లో సెంచరీ బాదిన వైభవ్ సూర్యవంశీ

బలగం టీవీ, హైదరాబాద్

క్రికెట్ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఒక 15 ఏళ్ల బాలుడు విధ్వంసం సృష్టించాడు. జైపూర్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే శతకం పూర్తి చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన ఈ పోరులో వైభవ్ బ్యాటింగ్ చూస్తుంటే మైదానంలో పరుగుల వరద పారిందని చెప్పవచ్చు. టాస్ గెలిచిన హైదరాబాద్ బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ మొదటి బంతి నుంచే బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 36 బంతుల్లోనే 100 పరుగులు పూర్తి చేసిన ఇతని ఇన్నింగ్స్‌లో 12 భారీ సిక్సర్లు, 5 ఫోర్లు ఉండటం విశేషం. అంటే దాదాపు 92 పరుగులు కేవలం బౌండరీల రూపంలోనే రావడం గమనార్హం.అంతర్జాతీయ స్థాయిలో ఎంతో అనుభవం ఉన్న సన్‌రైజర్స్ బౌలర్లను ఈ చిన్న కుర్రాడు గల్లీ క్రికెట్ రేంజ్‌లో ఆడుకున్నాడు. వేగంగా వస్తున్న బంతులను అలవోకగా స్టాండ్స్‌లోకి పంపిస్తూ స్టేడియంలోని అభిమానులను ఉర్రూతలూగించాడు. పవర్‌ప్లే ముగిసే సమయానికే రాజస్థాన్ స్కోరును ఆకాశానికి తీసుకెళ్లిన వైభవ్, ప్రతి బౌలర్‌ను లక్ష్యంగా చేసుకుని విరుచుకుపడ్డాడు. అతనిలోని ఆత్మవిశ్వాసం, బంతిని బాదే తీరు చూస్తుంటే భవిష్యత్తు భారత క్రికెట్‌కు ఒక ధ్రువతార దొరికిందని విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు క్రిస్ గేల్ (30 బంతులు) పేరిట ఉండగా, టీనేజ్ వయసులో ఇంత తక్కువ బంతుల్లో శతకం బాదిన ఘనత మాత్రం వైభవ్‌కే దక్కుతుంది. ఈ అద్భుత ప్రదర్శనతో వైభవ్ సూర్యవంశీ రాత్రికి రాత్రే గ్లోబల్ స్టార్‌గా మారిపోయాడు. 15 ఏళ్ల వయసులో ఒత్తిడిని అధిగమించి, ఇంతటి భారీ ఇన్నింగ్స్ ఆడటం క్రికెట్ పండితులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.వైభవ్ ఇన్నింగ్స్ ధాటికి సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ లైనప్ పూర్తిగా చెల్లాచెదురైపోయింది. స్టేడియం నలుమూలలా సిక్సర్ల వర్షం కురిపించిన ఈ యువ ఆటగాడు, రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భారీ స్కోరును అందించాడు. ఈ సీజన్‌లోనే కాకుండా ఐపీఎల్ చరిత్రలోనే ఇది అత్యుత్తమ ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచిపోవడం ఖాయం. భవిష్యత్తులో ఈ వండర్ కిడ్ మరెన్ని అద్భుతాలు చేస్తాడో వేచి చూడాలి.



# రికార్డు సృష్టించిన కేఎల్ రాహుల్..

బలగం టీవీ, హైదరాబాద్

ఐపీఎల్ చరిత్రలో అరుదైన రికార్డు నమోదైంది. టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఐపీఎల్ టోర్నీలో 150 పరుగులు సాధించిన మొట్టమొదటి భారతీయ క్రికెటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఈ మెగా టోర్నీలో ఒక ఇన్నింగ్స్‌లో 150కి పైగా పరుగులు సాధించిన ఘనత కేవలం వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెకల్లమ్ పేరిట మాత్రమే ఉండేది. ఇప్పుడు ఆ ఎలైట్ జాబితాలో కేఎల్ రాహుల్ చేరాడు. తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో మైదానంలో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించి అభిమానులను ఉర్రూతలూగించాడు. పదునైన బౌలింగ్‌ను సైతం ధీటుగా ఎదుర్కొంటూ ఏ దశలోనూ తగ్గకుండా స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. స్వదేశీ ఆటగాళ్లలో ఇప్పటివరకు ఉన్న అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డులన్నింటినీ చెరిపేస్తూ భారత క్రికెట్ అభిమానులకు మరపురాని ఆనందాన్ని పంచాడు. ఎంతో కాలంగా ఊరిస్తున్న ఈ భారీ స్కోరును అందుకున్న తొలి భారతీయుడిగా రాహుల్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి దేశవాళీ బ్యాటర్లు ఎవరికీ సాధ్యంకాని అరుదైన ఫీట్‌ను సాధించి అంతర్జాతీయ క్రికెట్‌లో తనదైన ముద్ర వేశాడు. గత రికార్డులను ఒకసారి నిశితంగా పరిశీలిస్తే, 2013 ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున బరిలోకి దిగిన క్రిస్ గేల్ అజేయంగా 175 పరుగులు చేసి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే 2008 ప్రారంభ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్ బ్రెండన్ మెకల్లమ్ ఆర్సీబీపై 158 పరుగులు సాధించాడు. తాజా 2026 సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న రాహుల్ సాంప్రదాయక టెక్నికల్ షాట్లకు తోడు బౌండరీలు బాదుతూ ప్రత్యర్థి బౌలర్లకు పీడకలగా మారాడు. ఈ చారిత్రక ఇన్నింగ్స్ కారణంగా ఆ జట్టు నిర్ణీత ఓవర్లలో భారీ స్కోరు సాధించడంలో అత్యంత కీలక పాత్ర పోషించింది. స్టేడియంలో ప్రేక్షకులతో పాటు సోషల్ మీడియా వేదికగా దేశవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు రాహుల్ ఆటతీరును ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. టీ20 ఫార్మాట్‌లో అత్యుత్తమ భారతీయ ఓపెనర్‌గా అతడి స్థానం ఎంత పటిష్టమైనదో ఈ సంచలన ఇన్నింగ్స్ క్రికెట్ ప్రపంచానికి మరోసారి స్పష్టంగా రుజువు చేసింది.

# సన్‌రైజర్స్ జైత్రయాత్ర కొనసాగింపు

- రాజస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో ఘన విజయం
- వైభవ్ సూర్యవంశీ శతకం వృధా
- భారీ లక్ష్య ఛేదనలో ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ మెరుపు అర్ధశతకాలు



బలగం టీవీ, హైదరాబాద్

ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) తన 'భీకర' ఫామ్‌ను కొనసాగిస్తోంది. శనివారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన హై-వోల్టేజ్ పోరులో ఆరెంజ్ ఆర్మీ 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. రాజస్థాన్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ (103) విధ్వంసక శతకంతో చెలరేగినా, సన్‌రైజర్స్ బ్యాటర్ల మెరుపు ధాటికి ఆ స్కోరు సరిపోలేదు. 229 పరుగుల భారీ లక్ష్యాన్ని హైదరాబాద్ జట్టు మరో 9 బంతులు మిగిలి ఉండగానే అలవోకగా ఛేదించి అభిమానులను ఖుషీ చేసింది.

**ఇషాన్, అభిషేక్ విధ్వంసం:**

కొండంత లక్ష్యంతో బరిలోకి దిగిన హైదరాబాద్‌కు ఆరంభంలోనే ట్రావిస్ హెడ్ (6) వికెట్ కోల్పోయి షాక్ తగిలింది. అయితే, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన ఇషాన్ కిషన్ (74), అభిషేక్ శర్మ (57) రాజస్థాన్ బౌలర్లపై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డారు. పవర్ ప్లేలో ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడుతూ స్కోరు బోర్డును పరుగులెత్తించారు. వీరిద్దరూ రెండో వికెట్‌కు కేవలం 55 బంతుల్లోనే 132 పరుగులు జోడించి విజయానికి బలమైన పునాది వేశారు. అభిషేక్ 29 బంతుల్లో 57 పరుగులు చేయగా, ఇషాన్ కేవలం 31 బంతుల్లోనే 11 ఫోర్లు, 3 సిక్సర్లతో 74 పరుగులు సాధించాడు.

**క్లాసెన్, నితీష్ జోరు:**

ఓపెనర్లు నిష్క్రమించినా హెన్రిచ్ క్లాసెన్ (29), ఆంధ్ర కుర్రాడు నితీష్ కుమార్ రెడ్డి (36) బాధ్యతాయుతంగా ఆడారు. నితీష్ 18 బంతుల్లోనే మెరుపులు మెరిపించగా, చివర్లో సలీల్ అరోరా సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించాడు. రాజస్థాన్ బౌలర్లలో ఆర్చర్, బ్రిజేష్ శర్మ రెండేసి వికెట్లు తీసినా పరుగుల ప్రవాహాన్ని అడ్డుకోలేకపోయారు.

**సూర్యవంశీ 'వైభవం':**

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్‌కు వైభవ్ సూర్యవంశీ శివతాండవం చేశాడు. కేవలం 37 బంతుల్లోనే 12 భారీ సిక్సర్లతో 103 పరుగులు చేసి ఐపీఎల్ చరిత్రలో తన ముద్ర వేసుకున్నాడు. అతనికి తోడుగా ధ్రువ్ జురెల్ (51) అర్ధశతకంతో రాణించడంతో రాజస్థాన్ 20 ఓవర్లలో 228 పరుగులు చేసింది. హైదరాబాద్ బౌలర్లలో ఇషాన్ మలింగ రెండు వికెట్లు తీయగా, కెప్టెన్ కమిన్స్ పొదుపుగా బౌలింగ్ చేశాడు.

**స్కోరు బోర్డు:**

రాజస్థాన్ రాయల్స్: 228/6 (20 ఓవర్లు)
(వైభవ్ 103, జురెల్ 51; ఇషాన్ మలింగ 2/42)
సన్‌రైజర్స్ హైదరాబాద్: 229/5 (18.3 ఓవర్లు)
(ఇషాన్ కిషన్ 74, అభిషేక్ శర్మ 57, నితీష్ 36)
ఫలితం: సన్‌రైజర్స్ హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో విజయం.
ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్: ఇషాన్ కిషన్

# ఐపీఎల్ చరిత్రలో రికార్డు లక్ష్యాన్ని ఛేదించిన పంజాబ్ కింగ్స్



## 265 పరుగుల లక్ష్యాన్ని అలవోకగా ఛేదించి సంచలనం

బలగం టీవీ, హైదరాబాద్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. అసాధ్యమనుకున్న లక్ష్యాలను సుసాధ్యం చేస్తూ ఈ సీజన్‌లో ఓటమెరుగని జట్టుగా పంజాబ్ చరిత్ర సృష్టించింది. శనివారం అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన హై-స్కోరింగ్ మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ నిర్దేశించిన 266 పరుగుల భారీ లక్ష్యాన్ని పంజాబ్ మరో ఓవర్ మిగిలి ఉండగానే ఛేదించి, ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక రన్ ఛేజ్ నమోదు చేసింది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ బాధ్యతాయుత ఇన్నింగ్స్, ఓపెనర్ల మెరుపులు పంజాబ్‌కు ఆరో విజయాన్ని అందించాయి.

రికార్డు స్థాయి లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్‌కు ఓపెనర్లు ప్రభ్‌సిమ్రన్ సింగ్ (76), ప్రియాన్ష్ ఆర్య (43) అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. తొలి ఓవర్ నుంచే ఢిల్లీ బౌలర్లపై విరుచుకుపడ్డ ఈ జోడీ ఫోర్లు, సిక్సర్లతో స్టేడియాన్ని హోరెత్తించింది. అక్షర్ పటేల్ వేసిన ఒకే ఓవర్లో ప్రియాన్ష్ 20 పరుగులు పిండుకున్నాడు. తొలి వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన అనంతరం అక్షర్ పటేల్ ఈ జోడీని విడదీశాడు. ఆ వెంటనే కుల్దీప్ యాదవ్ వరుస ఓవర్లలో రెండు వికెట్లు తీయడంతో పంజాబ్ కాస్త ఒత్తిడికి లోనైంది. కీలక సమయంలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (71 నాటౌట్) ఒత్తిడిని చిత్తు చేస్తూ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. నేహల్ వధేరా (17) సహకారంతో స్కోరు బోర్డును పరుగెత్తించాడు. కుల్దీప్ ఓవర్లో వరుస సిక్సర్లతో హాఫ్ సెంచరీ పూర్తి చేసిన అయ్యర్, ఆఖర్లో శశాంక్ సింగ్ (19 నాటౌట్)తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఈ విజయంతో పంజాబ్ 13 పాయింట్లతో టేబుల్ అగ్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది.

అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 265 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ కేఎల్ రాహుల్ (152 నాటౌట్) శివతాండవం చేశాడు. పంజాబ్ బౌలర్లను చీల్చిచెండాడుతూ కేవలం ఫోర్లు, సిక్సర్లతోనే స్కోరు బోర్డును ఉరకలెత్తించాడు. అతనికి తోడుగా నితీశ్ రానా (91) మెరుపులు మెరిపించడంతో రెండో వికెట్‌కు రికార్డు స్థాయిలో 220 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. అయితే రాహుల్ ఆడిన అద్భుత ఇన్నింగ్స్‌ను పంజాబ్ బ్యాటర్ల ధాటి మరుగున పరిచేసింది.

స్కోరు వివరాలు
ఢిల్లీ క్యాపిటల్స్: 20 ఓవర్లలో 265/2 (కేఎల్ రాహుల్ 152 నాటౌట్, నితీశ్ రానా 91)
పంజాబ్ కింగ్స్: 19 ఓవర్లలో 266/4 (ప్రభ్‌సిమ్రన్ 76, శ్రేయాస్ అయ్యర్ 71 నాటౌట్; కుల్దీప్ 2/46)



# సింధు కంటి పక్కన వింత పరికరం!?

బలగం టీవీ, హైదరాబాద్

ఇటీవల జరిగిన ఉబెర్ కప్ మ్యాచ్ లో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కంటి పక్కన(కణత భాగంలో) ఓ స్టిక్కర్ లాంటి పరికరాన్ని ధరించి కనిపించింది. మ్యాచ్ జరుగుతున్నంత సేపు ఆ పరికరం అందరి దృష్టిని ఆకర్షించింది. అసలు అది ఏంటి? ఆటలో దానికి ఉన్న ప్రాముఖ్యత ఏంటనే చర్చ క్రీడా ప్రపంచంలో మొదలైంది. నిజానికి అది ఓ అత్యాధునిక పరికరం.. దీనిని 'టెంపుల్' అని పిలుస్తున్నారు. ఈ పరికరం అథ్లెట్ల మానసిక స్థితిని అంచనా వేయడానికి రూపొందించబడింది. ఇది ప్రధానంగా మెదడులోని రక్త ప్రసరణను, ఆలోచనల తీవ్రతను, ఏకాగ్రత స్థాయిలను ట్రాక్ చేస్తుంది. ఆట సమయంలో క్రీడాకారులు ఎంత ఒత్తిడికి లోనవుతున్నారు? వారు ఏ సమయంలో అత్యంత ఏకాగ్రతతో ఉన్నారు? వంటి అంశాలను ఈ పరికరం డేటా రూపంలో విశ్లేషిస్తుంది. అథ్లెట్ల 'మెంటల్ స్టేటస్'ను అర్థం చేసుకోవడం ద్వారా వారి ప్రదర్శనను మరింత మెరుగుపరచడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ వినూత్న ప్రాజెక్ట్ వెనుక ప్రముఖ వ్యాపారవేత్తలు ఉన్నారు. జొమాటో ఫౌండర్ దీపిందర్ గోయల్ టీమ్ ఈ పరికరాన్ని అభివృద్ధి చేసింది. అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పీవీ సింధు భర్త వెంకట దత్తసాయి కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామిగా ఉన్నారు. ఓ రకంగా చెప్పాలంటే.. స్పోర్ట్స్ టెక్నాలజీలో ఇదొక కొత్త విప్లవం అని చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ 'టెంపుల్' పరికరం ఇంకా టెస్టింగ్ దశలోనే ఉంది. ఓ అంతర్జాతీయ మ్యాచ్‌లో ప్రయోగాత్మకంగా దీన్ని మొదటిసారిగా పీవీ సింధుపై పరీక్షించారు. మైదానంలో ఆటగాళ్ల మెదడు ఏ విధంగా స్పందిస్తుందో తెలుసుకోవడానికి ఈ డేటా కోచ్‌లకు, శాస్త్రవేత్తలకు ఎంతో కీలకం కానుంది. భవిష్యత్తులో ఈ టెక్నాలజీ క్రీడా ప్రపంచంలో మరింత కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది.

# ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్‌కు తీవ్ర గాయం..

బలగం టీవీ, హైదరాబాద్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో నేడు ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరుగుతోంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు ప్రాక్టీస్ సెషన్‌లో ఓ షాకింగ్ సంఘటన జరిగింది. అరుణ్ జైట్లీ స్టేడియంలో ఆతిథ్య జట్టు ఢిల్లీ క్యాపిటల్స్‌కు సంబంధించిన ఓ యువ ఆటగాడికి తీవ్ర గాయమైంది. ఆ గాయం దెబ్బకి రక్తం బయటపడింది. దీంతో హుటాహుటిని ఆటగాడ్ని ఆస్పత్రికి తరలించారు. అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు శనివారం పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ ఉన్న క్రమంలో ప్రాక్టీస్ సెషన్ లో ఈ సంఘటన జరిగింది. ప్రాక్టీస్ చేస్తుండగా, ఆ సమయంలో జట్టులోని యువ ఆటగాడు సాహిల్ పరాఖ్ ముఖానికి బంతి తగలడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గాయం తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే, వెంటనే మైదానానికి అంబులెన్స్‌ను పిలిపించి అతడిని ఆసుపత్రికి తరలించారు. బంతి అతని హెల్మెట్‌ను ఎంత బలంగా తాకిందంటే, అతని ముఖం నుండి రక్తం కారడం ప్రారంభమైంది. వెంటనే ప్రాక్టీస్ సెషన్‌ను నిలిపివేసి, వైద్య సిబ్బంది వెంటనే ప్రథమ చికిత్స అందించారు. అనంతరం ప్రత్యేక చికిత్స కోసం ఆటగాడిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికే ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టును వరుస గాయల బెడద వెంటాడుతోంది. ఇప్పుడు మరో ఆటగాడు తీవ్ర గాయానికి లోనవ్వడం జట్టులో ఆందోళనను కలగజేస్తుంది. అయితే గాయం తీవ్రత గురించి ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. సాహిల్ పరాఖ్ 18 ఏళ్ల భారత క్రికెటర్. ఇతను జూన్ 7, 2007న మహారాష్ట్రలోని నాసిక్‌లో జన్మించాడు. ఇతను లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్, అలాగే మంచి బౌలర్ కూడా. ఐపీఎల్ 2026 సీజన్ కోసం గతేడాది జరిగిన వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. ఇతను దేశీయంగా మహారాష్ట్రకు, మహారాష్ట్ర ప్రీమియర్ లీగ్‌లో ఈగల్ నాసిక్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. పరాఖ్ మహారాష్ట్ర తరపున పాఠశాల స్థాయి నుంచి క్రికెట్‌తో తన ప్రస్థానాన్ని ప్రారంభించాడు. పాఠశాలల మధ్య జరిగే టోర్నమెంట్లలో నిలకడగా పరుగులు, వికెట్లు తీస్తూ రాణించాడు. ఆ తర్వాత మహారాష్ట్ర అండర్-19 జట్టుకు ఎంపికై, నమ్మకమైన టాప్-ఆర్డర్ బ్యాట్స్‌మన్‌గా, పార్ట్-టైమ్ బౌలర్‌గా స్థిరపడ్డాడు.

# ఆర్సీబీ ఖాతాలో చెత్త రికార్డు..

బలగం టీవీ, హైదరాబాద్

ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ ఘనవిజయం సాధించింది. మ్యాచ్ గెలుపొందినా కానీ ఆర్సీబీ ఓ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంది. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ అద్భుత సెంచరీతో చెలరేగడంతో.. ఐపీఎల్ చరిత్రలో ప్రత్యర్థి ఆటగాళ్లకు అత్యధిక సెంచరీలు(15) సమర్పించుకున్న మొదటి జట్టుగా ఆర్సీబీ నిలిచింది. ఇప్పటివరకు 14 సెంచరీలతో కోల్‌కతా నైట్ రైడర్స్ పేరిట ఉన్న ఈ రికార్డును ఆర్సీబీ అధిగమించి ఈ చెత్త రికార్డులో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్ కేవలం ఆర్సీబీకి చేదు జ్ఞాపకాన్ని మిగల్చడమే కాకుండా సాయి సుదర్శన్ కెరీర్లో ఓ మైలురాయిగా నిలిచిపోయింది. సాయి సుదర్శన్ తన సెంచరీ ద్వారా ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 2000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. కేవలం 47 ఇన్నింగ్స్‌ల్లోనే సాయి సుదర్శన్ ఈ ఘనత సాధించి, దిగ్గజ ఆటగాడు క్రిస్ గేల్ (48 ఇన్నింగ్స్‌లు) రికార్డును తుడిచిపెట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న ఆటగాళ్ల జాబితాలో సుదర్శన్ ఇప్పుడు అగ్రస్థానంలో ఉన్నాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 205 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ మొదటి వికెట్‌కు 128 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టుకు బలమైన పునాది వేశారు. గిల్ 32 పరుగులకు ఔట్ అయినప్పటికీ, సుదర్శన్ తన దూకుడును కొనసాగించి మూడో ఐపీఎల్ సెంచరీని నమోదు చేశాడు. చివర్లో జేసన్ హోల్డర్ 10 బంతుల్లో 23 పరుగులు చేసి జట్టు స్కోరును 200 దాటించాడు.206 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీకి విరాట్ కోహ్లీ వెన్నెముకగా నిలిచాడు. వాషింగ్టన్ సుందర్ చేతిలో డకౌట్ గండం నుంచి తప్పించుకున్న కోహ్లీ.. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. కేవలం 44 బంతుల్లోనే 81 పరుగులు బాది జట్టును విజయం అంచులకు చేర్చాడు. కోహ్లీ ఇన్నింగ్స్‌లో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురవడంతో గుజరాత్ బౌలర్లు నిస్సహాయంగా ఉండిపోయారు. ఆర్సీబీ ఈ లక్ష్యాన్ని 19వ ఓవర్లోనే పూర్తి చేసి మరో అద్భుత విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. బ్యాటింగ్ స్వర్గధామంగా భావించే చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ బౌలర్లు మరోసారి భారీగా పరుగులు సమర్పించుకోవడం ఆ జట్టు అభిమానులను నిరాశకు గురిచేసింది.

# చెత్త ఫీల్డింగ్‌పై నెటిజన్ల ఆగ్రహం

బలగం టీవీ, హైదరాబాద్

అరుణ్ జైట్లీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్ తో జరుగుతున్న మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ మూడో ఓవర్లో అర్ష్‌దీప్ సింగ్ వేసిన షార్ట్ డెలివరీని కేఎల్ రాహుల్ పుల్ షాట్ ఆడాడు. డీప్ స్క్వేర్ లెగ్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న శశాంక్ సింగ్ వైపు ఆ బంతి నేరుగా వెళ్ళింది. అత్యంత సులభమైన ఆ క్యాచ్‌ను పట్టుకోవడంలో శశాంక్ విఫలమయ్యాడు. క్యాచ్ వదలడమే కాకుండా ఆ బంతి కాస్తా బౌండరీకి వెళ్లడంతో పంజాబ్ జట్టుకు డబుల్ షాక్ తగిలింది. ఈ తప్పు చూసిన అర్ష్‌దీప్ తీవ్ర నిరాశకు గురవ్వగా, స్టాండ్స్‌లో ఉన్న యజమాని ప్రీతి జింటా ముఖం కూడా వాడిపోయింది. శశాంక్ సింగ్ వరుసగా క్యాచ్‌లు వదులుతుండటంతో అభిమానుల సహనం నశించింది. కొందరు నెటిజన్లు ఏకంగా "అతని బ్యాంక్ ఖాతాను తనిఖీ చేయండి" అంటూ ఫిక్సింగ్ అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. ఒక ప్రొఫెషనల్ ఆటగాడు ఇంత సులభమైన అవకాశాలను ఎలా జారవిడుస్తాడని ప్రశ్నిస్తున్నారు. గతంలో లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్‌లో కూడా శశాంక్ ఏకంగా మూడు క్యాచ్‌లు వదిలేయడం గమనార్హం. వరుస ఫీల్డింగ్ తప్పిదాలు జట్టు విజయవకాశాలను దెబ్బతీస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఫీల్డింగ్ లో శశాంక్ నిర్లక్ష్యం పట్ల కోచ్ రిక్కీ పాంటింగ్ డగౌట్ లో తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ మాత్రం దీనిపై కాస్త సరదాగా స్పందించాడు. శశాంక్ సింగ్‌ను ఉద్దేశించి "నీ ముఖం ఎక్కడైనా దాచుకో" అంటూ జోక్ చేశాడు. జట్టు విజయం సాధించిన సందర్భాల్లో ఇలాంటి తప్పులు సరదాగా అనిపించినా, క్లిష్టమైన మ్యాచుల్లో ఇవి మూల్యం చెల్లించుకునేలా చేస్తాయని క్రీడా పండితులు హెచ్చరిస్తున్నారు. తొలి వికెట్ త్వరగానే పడినా, శశాంక్ ఇచ్చిన అవకాశాన్ని కేఎల్ రాహుల్ అద్భుతంగా వాడుకున్నాడు. జీవనదానం లభించిన తర్వాత రాహుల్ 200 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ పంజాబ్ బౌలర్లపై విరుచుకుపడుతున్నాడు. వార్త రాసే సమయానికి ఢిల్లీ టీం ఒక వికెట్ కోల్పోయి 12 ఓవర్లలో 142 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ 65, నితీష్ రాణా 65 పరుగులతో నిలిచారు. ఒక్క క్యాచ్ మ్యాచ్ ఫలితాన్నే మార్చేస్తుందని ఈ ఇన్నింగ్స్ చూస్తే అర్థమవుతోంది.

# మెక్సికోలో వారణాసి సందడి




## భారతీయ పురాణగాథలకు యాక్షన్ మేళవింపు
## రాజమౌళి వీడియో వైరల్

భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కలయికలో రూపు దిద్దుకుంటున్న భారీ బ్జడెట్ చిత్రం 'వారణాసి'. ఈ చిత్రం తాజాగా మెక్సికో సిటీలో జరుగుతున్న అతిపెద్ద పాప్ కల్చర్ ఫెస్టివల్ లో సందడి చేసింది. ఈ ప్రతిష్టాత్మక ఈవెంట్‌లో ప్రదర్శించిన ఫస్ట్ గ్లింప్స్ చూసి అంతర్జాతీయ ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇక ఈ వేడుకకు రాజమౌళి స్వయంగా హాజరు కాలేకపోయినప్పటికీ, ఆయన పంపిన ప్రత్యేక వీడియో సందేశం ఇప్పుడు ఇంటర్నెట్‌ను ఊపేస్తోంది. మెక్సికో అభిమానులందరికీ నమస్కారం! 'వారణాసి' కేవలం ఒక సినిమా మాత్రమే కాదు.. అదొక అద్భుతమైన సాహసయాత్ర. భారతీయ పురాణ గాథలను , ప్రపంచస్థాయి యాక్షన్‌తో మేళవించి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాం అని రాజమౌళి పేర్కొన్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో మహేశ్ బాబును రాజమౌళి చూపిస్తున్న విధానంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రపంచ ప్రేక్షకులు మునుపెన్నడూ చూడని ఒక కొత్త మహేశ్‌ను ఈ సినిమాలో చూస్తారు అని జక్కన్న భరోసా ఇవ్వడం గమనార్హం. గ్లింప్స్‌లో మహేశ్ బాబు పొడవాటి జుట్టు, రఫ్ గడ్డంతో చాలా కరుకుగా కనిపించారు. మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో షూట్ చేసిన యాక్షన్ సీక్వెన్స్ హాలీవుడ్ స్థాయిని మించి ఉన్నాయని అక్కడి ప్రేక్షకులు ప్రశంసిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబం ధించిన వీడియో వైరల్‌గా మారింది. దాదాపు రూ. 1300 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకె క్కుతున్న 'వారణాసి' మూవీ ఇప్పుడు ఇండియాలోనే మోస్ట్ వాంటెడ్ ప్రాజెక్ట్‌గా నిలిచింది. ఈ సినిమా గురించి వచ్చే చిన్న వార్త అయినా సోషల్ మీడియాను ఊపేస్తోంది. నిర్మాతలలో ఒకరైన ఎస్.ఎస్. కార్తికేయ ఈ ఈవెంట్‌కు హాజరై, అక్కడ వారణాసికి సంబం ధించిన ఒక స్పెషల్ 'ప్రీ గ్లింప్స్'ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజమౌళి పంపిన వీడియో మెసేజ్ ఇప్పుడు గ్లోబల్ వైడ్‌గా వైరల్




# మాయన్ నాగరికత అంటే ఇష్టం

## బాహుబలిలో అదే అనుసరించా
## వారణాసి కోసం మహేశ్ బాబు కష్టపడుతున్నారు



మాయన్ నాగరికత.. వారి కట్టడాలు.. ఎప్పుడూ నన్ను విస్మ యానికి గురిచేస్తూనే ఉంటాయి. 'బాహుబలి' సినిమాలో చూసిన మాహిష్మతి నగరం, అందులోని సిటీ సెంటర్ ఆ అద్భుతమైన సింహాసనం.. వీటన్నిటికీ మెక్సికోలోని ప్రసిద్ధ చిచెన్ ఇట్జా పిర మిడ్లే ఇన్‌స్పిరేషన్‌గా నిలిచాయని, రాజ మౌళి తన గత చిత్రాల్లోనే ఈ మెక్సికన్ ఆర్కిటెక్చర్ నుంచి స్ఫూర్తి పొందానని ఈ వీడి యోలో తొలిసారి బయట పెట్టా రు. ఇక ఇండియన్ మైథాలజీని, గ్లోబల్ స్టాండర్డ్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో కలిపి ఒక కొత్త ప్రపంచాన్ని సృష్టించిన వారణాసి ప్రీ గ్లింప్స్‌కు అక్కడి ఆడియెన్స్ ఫిదా అయ్యారు. ఈ సినిమా మేకింగ్ హాలీవుడ్ రేంజ్‌లో ఉం టుందని భరోసా ఇచ్చారు. ఇక మరోవైపు 'వారణాసి' కోసం మహేష్ బాబు ప డుతున్న కష్టం అంతా ఇంతా కాదు. ప్రస్తుతం హైదరాబాద్ షెడ్యూల్ ముగియడంతో షూటింగ్‌కు చిన్న గ్యాప్ దొరికింది. కానీ రాజమౌళి మాత్రం మహేష్ బాబుకు విశ్రాంతి ఇవ్వకుండా నేరుగా ఆయనను విదేశాలకు పంపించారు. త్వరలోనే 'వారణాసి' తదుపరి షెడ్యూల్ అంటార్కిటికాలోని కఠినమైన మంచు గడ్డల మధ్య జరుగుతుండడంతో అక్కడి మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలకు మహేష్ బాబు శరీరం అలవాటు పడేలా, ప్రస్తుతం ఆయనకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారట. ఎక్కడా టైమ్ వేస్ట్ కాకూడదని జక్కన్న పక్కా ప్లానింగ్‌తో ఉన్నారు. మంచు కొండల్లో చేసే సాహసోపేతమైన పోరాట సన్నివేశాల కోసం మహేష్ ఇప్పుడు మోషన్ క్యాప్చర్ టెక్నాలజీపై కూడా వర్క్ చేస్తున్నారు. అడ్వెంచర్ అంటే ఇలా ఉండాలని రాజమౌళి చూపిస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబు రుద్ర అనే పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుండగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా మందాకిని పాత్రలో నటిస్తున్నారు. విలక్షణ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభ అనే పాత్రలో కనిపించబోతున్నారు. ఆగస్ట్ నాటికి షూటింగ్ మొత్తం పూర్తి చేసి, ఆ తర్వాత పోస్ట్ ప్రొడక్షన్ పనులపై దృష్టి పెట్టాలని టీమ్ లక్ష్యంగా పెట్టుకుంది. 2027 ఏప్రిల్ 7న సమ్మర్ కానుకగా ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న వారణాసి భారతీయ సినిమా సత్తాను గ్లోబల్ మార్కెట్‌లో మరోసారి చాటడం ఖాయంగా కనిపిస్తోంది. జక్కన్న మార్క్ గ్రాఫిక్స్, కీరవాణి సంగీతం ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లడం గ్యారెంటీ. నేను 25 ఏళ్ల నుంచి సినిమాలు చేస్తున్నా. మనం ఎంతో కష్టపడి తెరకెక్కించిన చిత్రానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తే ఆ ఆనందం మాటల్లో చెప్పలేం. మీరంతా 'ఆర్‌ఆర్‌ఆర్'ను ఆదరించినప్పుడు నా సంతోషానికి అవ ధులు లేవు. 'నాటు నాటు' పాటకు ప్రపంచమంతా కాలు కదిపింది. ఆ మూమెంట్స్ చూసినప్పుడు భావోద్వేగానికి గురయ్యాను. నేను సినిమాలు ఎందుకు తీస్తున్నానో అప్పుడే అర్థమైంది' అని రాజమౌళి తెలిపారు.




# గాయపడ్డ సింహంలో పులిహోర పాట




'గాయపడ్డ సింహం' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు తరుణ్ భాస్కర్. ఆయన.. ఫరియా అబ్దుల్లా, మానస చౌదరి నాయకానాయికలుగా నటించిన ఈ సినిమాని కశ్యప్ శ్రీనివాస్ తెరకెక్కించారు. పవన్ సాదినేని సమర్పణలో సప్తస్వ మీడియా వర్క్స్, పీఓవీ స్టోరీస్, జీ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. ఈ చిత్రం మే 1న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర గీతాన్ని విడుదల చేశారు. 'ప్రేమకి పులిహోర కలిపామా.. ఇలాగ రాచేసి.. పెళ్లికి రూటే వేశామా.. మరోటి జతచేసి' అంటూ సరదాగా సాగిన ఈ పాటకు స్వీకర్ అగస్తీ స్వరాలతో పాటు సాహిత్యమందించారు. అనురాగ్ కులకర్ణి ఆలపించారు. ఇందులో తరుణ్ - మానసల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. ఇది ఆద్యంతం వినోదాత్మకంగా సాగే ఓ ట్రెండీ కథతో రూపొందిన సినిమా. దీనికి సూర్య ప్రకాశ్ జోస్యుల కథ అందించగా.. విద్యా సాగర్ చింత ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

# సతీ లీలావతిగా వస్తున్న లావణ్య త్రిపాఠి

టాలీవుడ్ ప్రముఖ నటి లావణ్య త్రిపాఠి మళ్లీ సినిమాలతో సందడి చేసేందుకు సిద్ధమయ్యారు. చాలాకాలం తర్వాత ఆమె నటించిన తాజా చిత్రం 'సతీ లీలావతి' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మెగా హీరో వరుణ్ తేజ్‌తో వివాహం, అనంతరం ఓ బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత విడుదల అవుతున్న ఈ సినిమా కావడంతో అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఇప్పటికే ఈ చిత్రంపై మంచి బజ్ క్రియేట్ అయింది. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో, దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మించిన ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహించారు. గతంలో 'భీమిలి కబడ్డీ జట్టు', 'ఎస్ఎంఎస్ (శివ మనసులో శృతి)' వంటి యూత్‌ఫుల్ చిత్రాలతో గుర్తింపు పొందిన ఆయన, ఈసారి ఒక రొమాంటిక్ రిలేషన్‌షిప్ డ్రామాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. లావణ్య త్రిపాఠి సరసన దేవ్ మోహన్ హీరోగా నటించగా, వీరిద్దరూ భార్యాభర్తలుగా కనిపించనున్నారు. ఈ సినిమా కుటుంబ బంధాలు, దాంపత్య జీవితం, వాటిలో వచ్చే సంఘర్షణలను వినోదాత్మకంగా చూపించనుందని నిర్మాత నాగమోహన్ తెలిపారు. హాస్యం, భావోద్వేగాలు కలగలిసిన ఈ చిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా రూపొందించబడిందని ఆయన పేర్కొన్నారు.ఇప్పటికే ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని 'యూ' సర్టిఫికేట్‌ను పొందింది. మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. తాజాగా విడుదల చేసిన పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని




మరింత పెంచింది. ఈ చిత్రంలో సీనియర్ నటుడు నరేష్ వీకే, కమేడియన్ సప్తగిరి, తమిళ హాస్యనటుడు వీటీవీ గణెళిష్, రాజేంద్రన్, జాఫర్, జోషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సంగీతాన్ని మిక్కీ జే. మేయర్ అందించగా, సినిమాటోగ్రఫీని బినేంద్ర మీనన్ నిర్వహించారు. ఎడిటింగ్ బాధ్యతలను సతీష్ సూర్య తీసుకున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, పాటలకు మంచి స్పందన లభించగా, త్వరలోనే ట్రైలర్‌ను విడుదల చేసి ప్రమోషన్స్‌ను మరింత వేగవంతం చేయనున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. మొత్తానికి, 'సతీ లీలావతి'తో లావణ్య త్రిపాఠి సక్సెస్‌ఫుల్ రీఎంట్రీ ఇస్తారా అన్నది ఆసక్తికరంగా మారింది.

# సల్మాన్ మూవీకి స్పిరిట్ పోటీ కానుందా?



బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ కు ప్రస్తుతం కాలం కలిసిరావడం లేదు. ఒకప్పుడు బాక్సాఫీస్‌ను షేక్ చేసిన సల్మాన్‌ఖాన్, 2016లో వచ్చిన 'సుల్తాన్' సినిమా తర్వాత మళ్ళీ ఆ స్థాయి బ్లాక్ బస్టర్‌ను చూడలేదు. భారీ అంచనాల మధ్య వచ్చిన 'టైగర్ 3, సికిందర్' సినిమాలు కూడా ప్రేక్షకులను నిరాశపరిచాయి. ఈ ఏడాది రిలీజ్ కావాల్సిన 'మాతృభూమి' సినిమాపై పెద్దగా అంచనాలు లేవు. దీంతో సల్మాన్ మార్కెట్ పడిపోతుందా? అనే అనుమానాలు మొదలయ్యాయి. ఇలాంటి తరుణంలో టాలీవుడ్ సెన్సేషనల్ ప్రొడ్యూసర్ దిల్ రాజు రంగంలోకి దిగారు. ఎంతో కాలంగా బాలీవుడ్‌లో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలను కున్న దిల్ రాజు ఈ సారి దర్శకుడు వంశీ పైడిపల్లిని రంగంలోకి దించి ఒక పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం, షూటింగ్ కూడా శరవేగంగా జరుపుకుంటోంది. ఈ సినిమాతోనైనా సల్మాన్ బాక్సాఫీస్ వద్ద తన పూర్వ వైభవాన్ని పొందుతారని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే, ఇక్కడే ఒక పెద్ద ట్విస్ట్ ఉంది..! సల్మాన్ ఖాన్‌కు ఈద్ అంటే చాలా సెంటిమెంట్. ప్రతి ఏటా తన సినిమాను ఆ పండుగకే రిలీజ్ చేస్తారు. రాబోయే ఏడాది కూడా మార్చి 9 లేదా 10 తేదీల్లో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని ప్లాన్ చేస్తున్నారు. చాలా మందికి తెలిసిన విషయం ఏంటంటే.. అంతకంటే ముందే, అంటే మార్చి 5న పాన్ ఇండియా వైడ్ ఒక భారీ తుపాను రాబోతోంది. అదే.. సందీప్ రెడ్డి వంగా, రెబల్ స్టార్ ప్రభాస్ కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' యానిమల్' తర్వాత సందీప్ వంగా నుంచి వస్తున్న సినిమా కావడంతో పాటు, ఇప్పటికే విడుదలైన ఆడియో టీజర్, ఫస్ట్ లుక్ పోస్టర్ 'స్పిరిట్'పై అంచనాలను భారీగా పెంచేశాయి. వచ్చే ఏడాది అందరికన్నా ముందే సినిమా రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేయడంతో మిగతా హీరోలు తమ సినిమాలను వాయిదా వేసుకుంటారు. కానీ, సల్మాన్ ఖాన్ మాత్రం పక్కాగా అదే వారంలో బరిలోకి దిగుతున్నారు. 'స్పిరిట్' రిలీజ్ అయిన కేవలం 5 రోజుల గ్యాప్‌లోనే సల్మాన్ సినిమా రావడం ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. ఈ 5 రోజుల గ్యాప్ అనేది రెండు సినిమాలపై ప్రభావం చూపుతుంది. 'స్పిరిట్'కు టాక్ పాజిటివ్‌గా వస్తే, ఆ ప్రభంజనాన్ని తట్టుకోవడం సల్మాన్ సినిమాకు చాలా కష్టం. ఒకవేళ 'స్పిరిట్' ఏ కారణం చేతనైనా వాయిదా పడితే మాత్రం సల్మాన్ ఖాన్‌కు అది పెద్ద అడ్వాంటేజ్ అవుతుంది.






యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'టాక్సిక్' ఈ సినిమా టీజర్ విడు దలైన నాటి నుంచి చర్చనీయాంశంగా మారిన విష యం తెలిసిందే. 'టాక్సిక్'లోని సన్నివేశాల గురించి యశ్ ఇటీవల సినిమాకాన్ వేడుకలో మాట్లాడారు. ఈ యాక్షన్ చిత్రాన్ని ఒక మహిళా దర్శకురాలు తెరకెక్కిస్తు న్నందువల్ల సరికొత్తగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దర్శకురాలు గీతూ మోహన్ దాస్‌పై ప్రశంసలు కురిపించారు. 'సాధారణంగా గ్యాంగ్‌స్టర్ డ్రామాలు అంటే పురుష దర్శకులే బాగా చేస్తారనే భావన చాలామందిలో ఉంటుంది. కానీ, ఈ గ్యాంగ్‌స్టర్ కథను ఒక మహిళా కోణంలో చూపించడం అనేది చాలా కొత్తగా ఉంటుంది. ఇం దులోని శృంగార సన్నివేశాల నుంచి యాక్షన్ సీన్స్ వరకు ప్రతి దానిలోనూ ఆమె ఆలోచనలు చాలా స్పష్టంగా ఉన్నాయి. సున్నితమైన భావాలను ఎంత హృద్యంగా చూపించారో.. యాక్షన్ సన్నివేశాలను కూడా అదే స్థాయిలో తెరకెక్కించారు. అన్నిరకాల భావోద్వేగాలను లేడీ డైరెక్టర్ ఇంత బాగా ప్రజెంట్ చేయగలరా అని ఆమెతో ప్రయాణించాకే నాకు అర్థమైంది. ఇందులోని సన్నివేశాలు గతంలో చూడనివిధంగా విభిన్నంగా ఉంటాయి. గీతూ గొప్ప రచయిత కూడా.. ఆమె నుంచి నేను ఎన్నో విషయాలు నేర్చుకున్నాను' అని యశ్ అన్నారు. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. యశ్ సరసన ఐదుగురు హీరోయిన్స్ నటిస్తున్నారు. మొదట ఈ చిత్రాన్ని మార్చిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని అనుకున్నారు. కొన్ని కారణాల వల్ల జూన్ 4కు వాయిదా పడింది.

